ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 50 | మంగళవారం 18 నవంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

# 45మంది మృతి





సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం
డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
మంటలు చెలరేగి 45 మంది మృతి
బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
మక్కాకు వెళ్తుండగా ప్రమాదం..


## మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులే

**హైదరాబాద్, నవంబర్ 17 :**
సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణంకొనసాగించారు. మదీనా నుండి

మిగతా 2లో

# విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం లేదు

## ఏపి ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల



**అమరావతి, నవంబర్ 17 :**
విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి (మిగతా 2లో)

# పోలీసులకే సవాల్

## పైరసీ ముఠాలపై పోలీస్ కమీషనర్ సజ్జనార్ ఉక్కుపాదం

## అభినందనలు తెలిపిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి, నవంబర్ 17 :**
పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుబృందం, హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమవడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సంతోషం వ్యక్తంచేశారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర (మిగతా 2లో)

# అంత్యక్రియలు సౌదీలోనే

ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా..
అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం..
తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం..
మంత్రులతో పాటు మృతుల్లో ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరు సౌదీకి..



**హైదరాబాద్, నవంబర్ 17 :**
సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ. 5లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. బాధితులకు (మిగతా 2లో)

# హత్యలు చేసిడోర్ డెలివరీ

## గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు

**విజయవాడ, నవంబర్ 17 :**
జగన్ హయాంలో హత్యలు చేసి డోర్ డెలివరీ చేశారని సంచలన ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. సోమవారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. పలు (మిగతా 2లో)



## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై

# కొత్త గైడ్లైన్స్

**అమరావతి, నవంబర్ 17 :**
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లా బదిలీలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్పౌజ్ గ్రౌండ్స్ ఆధారంగా ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్‌కు అనుమతిస్తూ కొత్త గైడ్‌లైన్స్‌తో పాటు జీవోను రిలీజ్ చేసింది. ఈ ఆర్డర్లు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది (మిగతా 2లో)

## మంత్రి సత్యకుమార్ పేరతో నకిలీ

# టిటిడి లెటర్లు

**విజయవాడ, నవంబర్ 17 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేరుతో నకిలీ టీటీడీ లెటర్ల జారీపై విజయవాడ నగర కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజులుగా మంత్రి పేరుతో నకిలీ టీటీడీ లెటర్లు జారీ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు కమిషనర్‌కు సోమవారం నాడు మంత్రి సత్యకుమార్ పీఏ ఫిర్యాదు చేశారు. అయితే, టీటీడీ ఫేక్ లెటర్ల విషయాన్ని మంత్రి కార్యాలయం దృష్టికి బాధితులు తీసుకొచ్చారు. ఇక, కేసును రిజిస్టర్ చేసి దర్యాప్తు చేపడతామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు చెప్పారు. టీటీడీ ఫేక్ లెటర్లు ఇచ్చే వారి విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని కోరారు. బాధితులు మోస పోవద్దని కమిషనర్ రాజశేఖర్ బాబు కోరారు.

# బీహార్‌లో ఓట్ చోరీ

ఓట్లు వచ్చినా సీట్లు తగ్గిన మహాకూటమి..
ఓట్లు తగ్గినా సీట్లు బిజెపికి పెరిగాయి...
గాంధీభవన్ ముందు యూత్ కాంగ్రెస్ నిరసన..
పిసిపి చీఫ్ మహేశ్, మంత్రి పొన్నం విమర్శలు..



**హైదరాబాద్, నవంబర్ 17 :**
బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలన్నారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య (మిగతా 2లో)

# శ్రీశైలంలో పోటెత్తిన భక్తులు

## సాంప్రదాయబద్ధంగా నదీ పుణ్య స్నానాలు

**శ్రీశైలం, నవంబర్ 17 :**
ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో భక్తులు పోటెత్తారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను కార్తీక మాస చివరి సోమవారం పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు పవిత్ర పాతాళ గంగలో పుణ్యస్నాల ఆచరించి స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు వేకువ జామునే భక్తులు క్యూ లైన్ లో బారులు తీరారు. తీరారు. భక్తుల రద్దీతో శ్రీశైలం కిటకిటలాడింది.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేశారు. కార్తిక మాసం కావడంతో భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా కార్తీకదీపం వెలిగించుకునేందుకు శివాజీ గోపురం వద్ద (మిగతా 2లో)



# పురం ఘటనపై చర్యలేవీ

## గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు, నవంబర్ 17 :**
టీడీపీ ఆఫీస్ దాడి కేసును రీఓపెన్ చేసి మరీ అక్రమ అరెస్టులు చేస్తున్న కూటమి ప్రభుత్వం.. వైఎస్సార్సీపీ కార్యాలయంపై జరిగిన విధ్వంసం విషయంలో చూసిచూడనట్లు వ్యవహరిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. హిందూపురం ఘటనకు నిరసనగా.. సోమవారం గుంటూరులో అంబటి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూపురం వైఎస్సార్సీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపైనా దాడి చేశారు. గతంలో టీడీపీ కార్యాలయంపై దాడి జరిగితే.. (మిగతా 2లో)



# బంగ్లా మాజీ ప్రధానికిఉరి

## అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం

## షేక్ హసీనాకు ఉరి తీయాలని

## ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు

**ఢాకా, నవంబర్ 17 :**
ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన (మిగతా 2లో)



# పరకామణి కేసులో ఎవ్వరినీ వదలిపెట్టం

## కేసులో అనేక అనుమానాలు.. పార్థసారథి



**ఢాకా, నవంబర్ 17 :**
తిరుమల పరకామణి కేసులో ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి పార్థసారథి అన్నారు. ఇందులో అసలు దోషులు వైకాపా నేతలే అన్నది స్పష్టంగా తెలుస్తోంద న్నారు. ఫిర్యాదు దారుడు సతీష్‌ను హత్య చేసి ఆత్మ హత్యగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. అయితే తిరుమలచుట్టూ రాజకీయ కుట్రలతో భక్తులు మనస్తాపం చెందారని మంత్రి పార్థసారథి అన్నారు. (మిగతా 2లో)

తెలుగోడు

# 45 మంది మృతి



(మొదటి పేజి (తరువాయి)

సుమారు 250 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

# బంగ్లా మాజీ ప్రధానికి ఉరిశిక్ష

(మొదటి పేజి (తరువాయి)

విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయం లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు. 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు. హత్యకు గురైన అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ భార్యే ఈ ఖలీదా. వీరిద్దరే తమదైన సిద్ధాంతాలు, పోరాటాలతో మూడు దశాబ్దాల పాటు బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రను రచించారు. హసీనా మొదటిసారి 1996లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2001లో అధికారం కోల్పోయారు. 2008లో భారీ విజయం సాధించి సుదీర్ఘ పాలన మొదలుపెట్టారు. 2014, 2018 ఎన్నికల్లోనూ అవామీ లీగ్ పార్టీయే గెలిచింది. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన మహిళా నేతల్లో ఒకరిగా చరిత్ర సృష్టించారు. ఆమె పాలనలో బంగ్లాదేశ్ చాలా వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించింది. పద్మా వంతెన వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పేదరిక నిర్మూలనలో దేశం పురోగమించింది. బంగ్లాదేశ్ ప్రపంచ వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా మారింది. ఈ ప్రశంసలతో పాటే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు.

# సౌదీలో ప్రమాదంతో తీవ్ర విషాదం

## ఒకే కుటుంబానికి చెందిన 18మంది మృతి

## కుటుంబీలకు కిషన్ రెడ్డి, పిసిసి చీఫ్‌ల పరామర్శ



**హైదరాబాద్, నవంబర్ 17 :**

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది మృతి చెందారు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర విషాదం అలముకుంది. నజీరుద్దీన్ మృతితో స్థానికులు కన్నీరు పెట్టారు. నసీరుద్దీన్ ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగి. తన కుటుంబ సభ్యులతో కలిసి మక్కా యాత్రకు వెళ్లారు. అంతలోనే ఈ ఘోర ప్రమాదం వారి కుటుంబాన్ని కబళించింది. విషయం తెలుసుకున్న నసీరుద్దీన్ బంధువులు, స్నేహితులు అతడి నివాసం వద్దకు చేరుకున్నారు. ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. బాధిత కుటుంబ బంధువులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్.. నసీరుద్దీన్ ఇంటికి వెళ్లి ఆయన బంధువులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఆ దిశగా చర్యలు మొదలు పెట్టినట్లు చెప్పారు. మరోవైపు నసీరుద్దీన్ ఇంటి వద్ద రోదనలు మిన్నంటాయి. ఒకే కుటుంబంలో 18 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని నమ్మలేకపోతున్నామంటూ ఆయన బంధువులు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు 18 మంది అంత్యక్రియలను సౌదీలోనే నిర్వహించనున్నట్లు నసీరుద్దీన్ బంధువులు పేర్కొన్నారు. మరోవైపు ఇదే ప్రమాదంలో.. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ పరామర్శించారు. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీళ్లంతా హైదరాబాద్ వాసులేనని తెలంగాణ హజ్ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. మృతి చెందిన వారిలో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది.

# విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం లేదు

(మొదటి పేజి (తరువాయి)

వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ఎ÷-లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.

# బీహార్‌లో ఓటు చోరీ..

(మొదటి పేజి (తరువాయి)

వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్ లో ఎన్డీయే కూటమికి సీట్లు గెలుచుకుందన్నారు. దేశ భవిష్యత్ కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘట్ బంధన్ కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే కూటమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. సెక్యులర్ ఓట్లను తొలగించారు.. ఓట్ చోరీ తో రాజ్యాంగానికి తూట్లు.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీరు తెన్నులు శోచనీయం.. అధికార బిజెపికి అనుకూలంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పని చేస్తుంది. దేశం బాగుపడాలంటే ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉంది.. అధికారం పరమావధిగా మోడీ అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారు.. బీహార్ ఎన్డీయే కూటమి గెలుపు అప్రజాస్వామికం.. ఓట్ చోరీ గురించి 8 ఏళ్ల క్రితమే పోరాడాం.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బీజేపీకి ఫ్రంట్ ఆర్గనైజర్ గా పనిచేస్తుంది.. రేపటి నుంచి తెలంగాణలో ఓట్ చోరీ సంతకాల సేకరణ ముమ్మరంగా జరుగుతుంది.. తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం పొంచి ఉందని టీపీసీసీ ఛీఫ్ వ్యాఖ్యానించారు. భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తివంతంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. దేశవ్యాప్తంగా ఓటుచోరీపై నిరసనలు ఉద్ధృతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చెప్పారు.

# పరకామణి కేసులో ఎవ్వరినీ వదిలిపెట్టం

(మొదటి పేజి (తరువాయి)

అయితే తిరుమలచుట్టూ రాజకీయ కుట్రలతో భక్తులు మనస్తాపం చెందారని మంత్రి పార్థసారథి అన్నారు. వైకాపా తీరుపై మంత్రి పార్థసారథి మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. 2023లో రూ.100 కోట్ల విలువైన పరకామణి చోరీ జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దర్యాప్తు లేకుండా ఛార్జ్‌షీట్ వేశారని, గతంలో ముద్దాయి రవిని వైకాపా పెద్దలు బయటకు తీసుకొచ్చారని చెప్పారు. స్వామివారి ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దోపిడీలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.సతీశ్ హత్య కేసులో సీబీఐ విచారణ కోరడం.. వైకాపా ద్వంద్వ వైఖరికి నిదర్శనం. వివేకా కేసులో సీబీఐ అధికారులను బెదిరించి విచారణను అడ్డుకున్నారు. హత్యలు చేయడం సీబీఐ విచారణ కోరడం వైకాపాకు అలవాటే. సతీశ్ కుటుంబం హత్య అని చెబుతుంటే.. ఆత్మహత్య అని వైకాపా ప్రచారం చేస్తోందని పార్థసారథి మండిపడ్డారు. పరకామణి కేసు వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలి అని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఇక, సాక్ష్యం చెప్పడానికి వస్తున్న మాజీ ఏవీఎస్ఓ సతీష్‌కుమార్ హత్యకు గురయ్యాడు.. గతంలో వివేకానందరెడ్డి హత్య కేసులో అసత్యాలు ప్రచారం చేసినట్లే.. సతీష్ హత్య కేసులోనూ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సతీష్‌కుమార్‌ది ఆత్మహత్య అని వైసీపీ నేతలు ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. ఆయన హత్య కేసులో వైసీపీ నేతలకు ఎందుకంత ఉత్సాహం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది వెంకన్న భక్తులు తిరుమల చుట్టూ జరుగుతున్న రాజకీయ కుట్రలను చూసి తీవ్ర మనస్తాపం చెందుతున్నారు.. 29-04-2023న సుమారు 100 కోట్ల విలువైన విదేశీ కరెన్సీ పరకామణి నుంచి దొంగతనం జరిగింది అని మంత్రి పార్థసారథి చెప్పుకొచ్చారు. వందల కోట్ల స్వామివారి సొమ్ము చోరీకి గురైతే గత ప్రభుత్వం కేవలం చిన్న చిన్న సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తును నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కీలక నిందితుడు రవికుమార్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి ఇంటరాగేషన్ చేయకుండా, రాచ మర్యాదలతో నోటీసు ఇచ్చి, కాఫీ-టిఫిన్ పెట్టి సాగనంపారు.. కేసు నమోదైన ఒక నెలలోనే ఎలాంటి దర్యాప్తు లేకుండా పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని ఆరోపించారు. అయితే, 1-6-2023న ఫిర్యాదు చేసిన సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టులో రాజీ అని జాయింట్ మెమో ఇచ్చారు.. ఈ కేసు రాజీ పడటానికి ఫిర్యాదు చేసిన సతీష్ కుమార్‌కు ఏమాత్రం అర్హత లేదని మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఇక, వైసీపీ పెద్దల సొత్తా.. లేక కోట్లాది మంది భక్తులు ఆరాధించే స్వామివారి సొత్తా రాజీ చేసుకోవడానికి అని పార్థసారథి అడిగారు. ఒక్క రోజు కూడా జైలుకు పోకుండా ముద్దాయి రవికుమార్‌ను సగర్వంగా బయటికి తీసుకొచ్చారు వైసీపీ పెద్దలు.. రూ. 100 కోట్ల విదేశీ కరెన్సీ దోపిడీ నిందితుడితో రాజీ చేసి, స్వామివారి పేరిట కేవలం రూ.14 కోట్ల ఆస్తులు రాయించుకోవడం పెద్ద స్కామ్ అన్నారు. టీటీడీ బోర్డు అజెండాలో భక్తుడు రవికుమార్ దానం చేశాడని రాసి రికార్డు చేశారు.. దొంగతనం చేసిన వ్యక్తి భక్తుడా అని ప్రశ్నించారు. అలాగే, టీటీడీ విజిలెన్స్ స్వయంగా తమ రిపోర్టులో 'పోలీసుల ఒత్తిడి వల్లే లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నామని రాసుకున్నారు.. ఆ ఒత్తిడి తెచ్చిందెవరని అనుమానం వ్యక్తం చేశారు.

# సచివాలయ ఉద్యోగుల బదిలీలపై

(మొదటి పేజి (తరువాయి)

సచివాలయ సిబ్బందికి ఉపశమనం కలిగించనున్నాయి. అయితే, ఈ బదిలీలు పూర్తిగా ఉద్యోగుల స్వచ్ఛంద రిక్వెస్ట్ ఆధారంగా మాత్రమే అమలు కానున్నాయి. అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అప్లికేషన్ సమర్పించాలని వెల్లడించింది. అయితే, ట్రాన్స్‌ఫర్లు రిక్వెస్ట్ బేసిస్ మీద మాత్రమే అర్హులు అని ఏపీ సర్కార్ తెలిపింది. హజ్‌బెండ్/ వైఫ్ ఇద్దరిలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండాలనే నిబంధన ఉంది. ప్రైవేట్ ఉద్యోగి అయితే స్పౌజ్ గ్రౌండ్స్ వర్తించదని పేర్కొనింది. ఇక,డిసిప్లినరీ లేదా ఏసీబీ కేసులు ఉన్నవారికి ట్రాన్స్‌ఫర్ కి అర్హత లేదన్నారు. అలాగే, నో డ్యూస్ సర్టిఫికేట్లు తప్పనిసరి చేసింది. మెరిట్ ర్యాంక్ ఆధారంగా సీనియారిటీ లిస్టులు ఉండనున్నాయి.

# సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు

**విజయవాడ, నవంబర్ 17 :**

సైబర్ నేరాలను అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. నేరగాళ్లు కొత్త ఎత్తులు వేస్తున్నారని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డిజిటల్ అరెస్ట్ నేరాలను నివారించేందుకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. సైబర్ సురక్ష అనే స్లోగన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి.. సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తామని ఆయన సోమవారం విజయవాడలో ప్రకటించారు. పోలీసుల పరంగా తీసుకునే చర్యల వల్ల నేరగాళ్లు తప్పించుకో కూడదని పేర్కొన్నారు. జీరో టోలరెన్స్ టూ క్రైం, సైబర్ క్రైం అని సీఎం చంద్రబాబు చెబుతుంటారని.. ఎటువంటి పరిస్థితుల్లో డిజిటల్ అరెస్టులు జరగకూడదని పేర్కొన్నారు. నెల రోజుల పాటుసైబర్ సురక్షా అనే కార్యక్రమం తీసుకుని.. దానిని ప్రారంభిస్తున్నామని తెలిపారు. 226 బ్యాంకులలో అవగాహన తీసుకు వచ్చేందుకు 226 టీంలు, బ్యాంకు ఉద్యోగులతో కలిసి.. ఖాతాదారుల్లో మార్పు తీసుకు వస్తామన్నారు. ఉన్నతస్థాయిలో దీనిపై సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. ఒక చిన్న అప్లికేషన్ కూడా రూపొందించామని.. దీనిని చదివితే ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందని చెప్పారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, ప్రజల్లో అవగాహన తీసుకొచ్చే విధంగా సైబర్ సురక్షా పేరుతో నెల రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వారి కదలికలపై దృష్టి పెట్టి దొంగలను పట్టుకుంటున్నామని పేర్కొన్నారు. చైన్ స్నాచర్స్, బైక్ దొంగలు, గంజాయికి బానిసలుగా మారి చోరీ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ తరహా చోరీలను అరికడుతున్నామని తెలిపారు. తాము తీసుకున్న చర్యల వల్ల నలభై శాతం నేరాలు తగ్గాయని వివరించారు. ఎప్పుడూ లేని విధంగా 80 శాతం రికవరీతో విజయవాడ పోలీసులు ముందున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను గత ఏడాది కంటే ఈ ఏడాది 92 మందికి తగ్గించగలిగామన్నారు. వీటిపై సిబ్బందికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ చురుగ్గా పని చేసేలా చేస్తున్నామని వివరించారు. దాతల సహకారంతో ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పది వేల సీసీ కెమెరాలు.. సైబర్ క్రైమ్ నేడు పెను సవాల్‌గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లితేనే.. ఈ తరహా నేరాలను నిరోధించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# పోలీసులకే సవాల్

(మొదటి పేజి (తరువాయి)

సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. వారంతా పోలీసుశాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో పవన్‌కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలు విడుదలైన రోజే ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తున్నాయి. దీనివల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహాయజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్‌సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుబృందం చేసిన ఆపరేషన్ విజయ వంతమైంది. ఈ ఆపరేషన్‌లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వి.సి.సజ్జనార్‌కి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. బెట్టింగ్ మాఫియా, పోంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటివల్ల ప్రజలు ఏవిధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో చైతన్యపరుస్తున్నారు. పోంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏవిధంగా మోసానికి గురై నష్టపోతున్నారో ఆయన ఓ సందర్భంలో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్‌ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయని పవన్‌కల్యాణ్ ప్రశంసించారు. పైరసీతో సినీరంగానికి చాలా నష్టం జరిగిందని, దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

# శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

(మొదటి పేజి (తరువాయి)



గంగాధర మండపం వద్ద దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు క్యూ లైన్ లో ఉన్న భక్తులకు అల్పాహారం పాలు బిస్కెట్లు పంపిణీ స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి అధికారులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా చర్యలు తీసుకున్నారు సుమారు 70 వేల మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని సమాచారం.


# అంత్యక్రియలు సౌదీలోనే

(మొదటి పేజి (తరువాయి)

అండగా నిలవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యేతోపాటు మైనార్టీ విభాగానికి చెందిన ఉన్నతాధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలనీ కేబినెట్ నిర్ణయించింది. బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబసభ్యులకు చెందిన ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది మరణించారు. వీరంతా హైదరాబాద్ వాసులని తెలంగాణ హజ్ కమిటీ ఒక ప్రకటన వెల్లడించింది. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని తెలిపింది. హైదరాబాద్‌లోని మొత్తం 4 ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నవంబర్ 9వ తేదీన వీరంతా ఉమ్రాకు బయలుదేరి వెళ్లారు. క్కా యాత్ర పూర్తి చేసుకుని వారంతా మదీనాకి వెళ్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

# హత్యలు చేసి డోర్ డెలివరీ

(మొదటి పేజి (తరువాయి)



అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.రానున్న రోజుల్లో స్వర్ణాంధ్రప్రదేశ్‌ని వికసిత్ భారత్‌గా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈనేపథ్యంలోనే రూ.87 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. 740 ఏకలవ్య మోడల్ స్కూల్స్ తీసుకువచ్చి గిరిజన విద్యార్థుల విద్యని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సోళ్ల బుజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పదవీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అవగాహన కలిగిన అనుభవం ఉన్న వాళ్లని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంపిక చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# పురం ఘటనపై చర్యలేవీ

(మొదటి పేజి (తరువాయి)

ఆ కేసును రీ ఓపెన్ చేసి మరీ అమాయకులను జైలుకు పంపించారు. కేవలం మీ ఆఫీసుపై దాడి జరిగిందని వేధింపులకు దిగారు. మరి ఇప్పుడు చేస్తోంది ఏంటి?..దాడికి నిరసనగా ఆందోళన చేసేందుకు ప్రయత్నిస్తే వైఎస్సార్సీపీ నేతలను పోలీసులతో అరెస్ట్ చేయిస్తారా?.. పోలీసులు మరీ టీడీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. డీజీపీ కూడా మేం ఫోన్లు చేస్తే స్పందించరు..ఎమ్మెల్యే బాలకృష్ణ మీద చేసింది రాజకీయ విమర్శలు. అంత మాత్రానికి దాడుల సంప్రదాయం సరికాదు. మరి గతంలో బాలకృష్ణ చేసింది ఏంటి?.. అసెంబ్లీలోనే మాజీ సీఎం జగన్ను ఆయన సైకో అనలేదా?.. నటుడు, కేంద్ర మాజీ మంత్రి చిరంజీవిని అవమానిస్తూ మాట్లాడలేదా?. అసెంబ్లీకి తప్పతాగొచ్చి బాలకృష్ణ మాట్లాడారు. కానీ, ఆ టైంలో ఆయన చేసింది తప్పని ఎవరూ చెప్పలేదు. ఇది న్యాయమా?.. ధర్మమా?.. బాలకృష్ణ ఎవరైనా సరే తాను చేసిన పనులకు క్షమాపణలు చెప్పాలి. అప్పటిదాకా వైఎస్సార్సీపీ ఆందోళన కొనసాగిస్తుంది.చంద్రబాబు విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కరించలేక కార్మికులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా చంద్రబాబు విశాఖలో ఇదే తరహాలో సమ్మిట్ పెట్టారు. చంద్రబాబు చేసేదంతా నాటకం.. బూటకం అని అన్నారు.

## డిజిటల్ ఎక్సరే యూనిట్ ప్రారంభం

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, నవంబర్ 17:**
పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం డిజిటల్ ఎక్సరే యూనిట్, ఐసీయు మానిటల్ యూనిట్‌ని శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ప్రారంభించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ హోదాలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎక్సరే యూనిట్ విభాగాన్ని ప్రభుత్వాస్పత్రికి అందజేసిన అర్జాస్ స్టీల్స్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో అన్ని వార్డులను పరిశీలించి, ఆసుపత్రిలోని రోగులకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్సరే యూనిట్ ప్రారంభం కావడంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు చాలా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఎక్సరే కోసం ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి భారీగా డబ్బులు ఖర్చు చేసేవారని, ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి నందు పొందవచ్చునని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్, సూపరింటెండెంట్ ఉషా పరిమిళ, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, అరవింద నారాయణ రెడ్డి, కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, తిరుపాల్ రెడ్డి, కౌన్సిలర్ విజ్జి తదితరులు పాల్గొన్నారు.


డిజిటల్ ఎక్సరే యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## ప్రభుత్వ వైద్యుడి మృతదేహం లభ్యం

**ఆత్మకూరు, నవంబర్ 17:**
హంద్రీనీవా కాలువలో గల్లంతైన ప్రభుత్వ డాక్టర్ కార్తీక్‌రెడ్డి మృతదేహం సోమవారం లభించింది. బెలుగుప్ప మండలం దుద్దేకుంట గ్రామానికి చెందిన ప్రభుత్వ వైద్యుడు కార్తీక్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం హంద్రీనీవా కాలువలో గల్లంతయ్యాడు. సోమవారం సాయంకాలం కాలువలో పడిన స్థలం నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరంలో శవమై తేలాడు. ఆత్మకూరు ఎస్సై లక్ష్మణ్ రావు, సిబ్బంది, తహశీల్దార్, అగ్నిమాపక సిబ్బంది, ఇరిగేషన్ సిబ్బంది పలువురు మృతుడి కుటుంబీకులు కాలువ వెంట శోధించి 24 గంటల తర్వాత మృతదేహాన్ని కనుగొన్నారు. దాంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


పభుత్వ వైద్యుడు కార్తీక్‌రెడ్డి మృతదేహం


హంద్రీనీవా కాలువ నుంచి మృతదేహాన్ని బయటకు తీస్తున్న దృశ్యం

## సిపిఐ సీనియర్ నాయకురాలు మృతి

**గుత్తి, నవంబర్ 17**
గుత్తి పట్టణానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకురాలు ౹హబూబి (58) సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. పట్టణానికి చెందిన మహబూబి గత కొన్ని సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో మహిళా విభాగంలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధిలో క్రియాశీలకంగా పని చేసింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నామే సోమవారం తుది శ్వాస విడిచింది. దీంతో సిపిఐ పార్టీ మండల కమిటీ కార్యదర్శి రామదాసు పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ డోలక్ షఫీ వెంకట్రాముడు నరసింహ సీనియర్ నాయకులు బాబుతో పాటు పలువురు సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు మహబూబ్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు


౹హబూబికి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

## మహిళ హత్య కేసులో మరో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

### ఉరవకొండ సిఐ మహానంది..

**బెళుగుప్ప, నవంబర్ 17:**
బెళుగుప్పలో ఈనెల 13వ తేదీన గురువారం సాయంత్రం జరిగిన భార్య శాంతి ని భర్త ఆంజనేయులు కొడవలితో చంపిన హత్య కేసులో మరో ఇద్దరి ముద్దాయిలను సోమవారం అరెస్టు చేసినట్లు ఉరవకొండ సీఐ మహానంది పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ మహానంది విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ గురువారం బెళుగుప్ప
కు చెందిన శాంతి ని తన భర్త ఆంజనేయులు కొడవలితో హత్య చేసిన సంఘటన లో ఫిర్యాదులో పేర్కొన్న విధంగా హత్య చేసిన మొదటి ముద్దాయి భర్తను ఇదివరకే అరెస్టు చేశామని, ఇదే కేసు లో మరో ఇద్దరు ముద్దాయిలు పరారీలో ఉండగా,సోమవారం తమకు రాబడిన సమాచారం మేరకు గుండ్లపల్లి క్రాస్ వద్ద మహిళ హత్య కేసులో రెండవ ముద్దాయి బోయ తిప్పేస్వామి, మూడవ ముద్దాయి తిప్పే స్వామి కొడుకు జయసింహ ను అరెస్టు చేసినట్లు ఉరవకొండ సిఐ మహానంది పేర్కొన్నారు. వీరిని కోర్టుకు హాజరు పరిచామన్నారు. ఈ అరెస్టులో తమతోపాటు ట్రైన్ యస్ఐ మహేష్ సిబ్బంది పాల్గొన్నారని సీఐ మహానంది పేర్కొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఉరవకొండ సిఐ మహానంది, ట్రైనీ ఎస్ఐ మహేష్

## అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారనున్న పామిడి!

### రాజకీయ క్రీడలో సిఐ పోస్టు ఖాళీ.. జోరుగా ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణ.. పెన్నానది, కొండలు, గుట్టలు గుల్ల.. చోద్యం చూస్తున్న అధికారయంత్రాంగం.. ఒకే సామాజిక వర్గానిది పెత్తనం..

**పామిడి నవంబర్ 17:**
ఇక్కడ విదులు నిర్వహిస్తున్న సిఐ బదిలీపై ఉమ్మడి కర్నూలు జిల్లాకు వెళ్ళినప్పటికీ రాజకీయ చదరంగం నేపద్యంలో సిఐ పోస్టు హాట్ టాఫిక్ కావటం కారణంగా ఆపోస్టు ఖాళీగానే ఉంది. గుంతకల్లు నియోజకవర్గ ప్రజాప్రతినిధి కళ్యాణదుర్గం సబ్ డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ సిఐ పేరును జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. అయితే పామిడి సిఐ పోస్టుకు మరికొంతమంది సిఐలు పోటీ పడుతున్న క్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఖాళీగా ఉన్నటువంటి పోస్టును భర్తీ చేస్తారా.. లేక ఇంకోతకాలం వేచిచూస్తారా.. అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

***నిరంతర ప్రక్రియగా ఇసుక అక్రమ రవాణా..***
పెన్నానది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న నేపద్యంలో పెన్నానది పరివాహక ప్రాంతంలో అనునిత్యం ట్రాక్టర్ల రద్దీ జాతరను తలపిస్తుందన్నది అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ ఇసుక రావాణాదారులకు పెన్నానది ఇసుక కాసుల పంట కురిపిస్తుండగా మామూళ్ళ మత్తులో జోగుతున్న అనేకమంది పోలీసులు సైతం అక్రమ ఇసుక రావాణాదారులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిని సారించి ఏదో మొక్కుబడిగా కాకుండా అనునిత్యం ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై మెరుపు దాడులు చేస్తూనే అక్రమ ఇసుక రావాణాదారుల ఆగడాలకు కళ్ళెం వేసి పెన్నానది పరివాహక ప్రాంతాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనావుంది.

***ప్రకృతి సంపదైన కొండల్లో యథేచ్ఛగా తవ్వకాలు..***
పర్యావరణాన్ని రక్షించండి.. మొక్కలు పెంచండి.. కొండలను పరిరక్షించండి.. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముందుకు సాగాలని పిలుపునిస్తున్న ప్రభుత్వంలో బాగంగా అధికరయంత్రాంగం అందుకు విరుద్ధంగా కొందరు అక్రమార్కులు కొండలను యథేచ్ఛగా తవ్వుతున్నప్పటికీ పట్టించుకోకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విదంగా తయారైంది. పర్యావరణంలో భాగమైన కొండలను తవ్వుతూ సొమ్ము చేసుకుంటున్నా అదికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండటం ఫలితంగా ప్రకృతికి మానని గాయంగా తయారై పర్యవరణానికి ముప్పు కలిగించి భవిష్యత్తు ప్రమాదకరంగా మారే ప్రమాదముందని పరిశీలకులు వాఖ్యానిస్తున్నారు.

***పోలీసుస్టేషన్‌లో ఒకే సమాజిక వర్గానిది పెత్తనం..***
పోలీసుస్టేషన్ ఎస్ హెచ్ఓ అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని సామానంగా చూడాల్సివుండగా గత కొన్నేళ్ళుగా ఒకే సామాజిక వర్గానికి వెసులుబాటు కలిగించిన కారణంగా ఆసామాజిక వర్గానికి చెందిన సిబ్బంది ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసు వర్గాలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నాయి. సిబ్బందికి స్టేషన్ డ్యూటీలు వేయటం, పంచాయతీలు, వసూళ్ళ పర్వం సైతం ఆసామాజిక వర్గానిదే పైచేయిగా నిలుస్తోంది. మిగిలిన సిబ్బందిని చులకనగా చూస్తూ పెత్తనం చెలాయిస్తున్నట్లు తెలుస్తోంది. స్టేషన్‌కు ఎవరైన ఫిర్యాదుదారులు వచ్చినా, ఏవైనా పంచాయతీలు వచ్చినా, ఆఖరికి ఇసుక అక్రమ ట్రాక్టర్ల పట్టివేతలో సైతం ఆసామాజిక వర్గం చెప్పినట్లు జరగాల్సిందే. అడిగినంత సమర్పించాల్సిందే అంటూ పట్టుపడ్డ ఇసుక ట్రాక్టర్ల బాధితులు అనేకమార్లు బహిరంగంగానే చర్చించుకున్న సంఘటనలు కోకొల్లలు.



పామిడి పోలీసుస్టేషన్

***జోరుగా గుట్కా, కర్ణాటక మద్యం విక్రయాలు..***
గుట్కా ప్యాకెట్లు, అక్రమ మద్యం బాటిళ్ళను కర్ణాటక నుండి ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్న కొందరు వాటిని పలుచోట్ల దుఖానాల్లో గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నట్లు సమాచారం. పట్టణానికి చెందిన కొందరు బళ్ళారి నుండి గుట్కా, కర్ణాటక మద్యంను ప్రతిరోజూ వేకువజామున ఇక్కడికి తీసుకొచ్చి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటుండగా కొందరు పోలీసులు వారికి అండగా నిలుస్తున్నారన్నది పలువురి వాదన.

***గంజాయి మత్తులో యువత..***
పట్టణంలోని పలుచోట్ల గంజాయి లభిస్తుండటంతో యువత దానికి బానిసై మత్తులో ఊగిసలాడుతోందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో ఉంచి ఒక్కో ప్యాకెట్ రూ.500 నుండి రూ.1000 వరకూ విక్రయిస్తున్నట్లు హోటళ్ళు టీ స్టాల్స్ వద్ద అనేకమంది బహిరంగంగా చర్చించుకుంటుండటం కొసమెరుపు.

***విచ్చలవిడిగా ఆన్‌లైన్ మట్కా..***
గతంలో జిల్లాలోని గుత్తి, తాడిపత్రి ధర్మవరం హిందూపురం, గుంతకల్లు, ఉరవకొండ, అనంతపురం, బెళుగుప్ప, కనేకల్లు, పెనుగొండ, కల్యాణదుర్గం, ఇతరత్రా ప్రాంతాల్లో మట్కా కంపెనీలు వెలిసిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుత క్రమంలో ఇక్కడ ఆన్‌లైన్ ద్వారా మట్కా విచ్చలవిడిగా కొనసాగుతున్నట్లు విశ్వశనీయ సమాచారం. ఓపెన్ ఊరుకోనివ్వదు.. క్లోజ్ నిద్రపోనివ్వదు అన్న చందంగా ఆన్‌లైన్ మట్కా మత్తులో యువత తమ భవిష్యత్తును అంధకారం వైపుగా తీసుకెళ్తుందనటంలో సందేహం లేదు.

***గ్రామాల్లో పేకాట కేంద్రాలు..***
మండలంలో వివిధ గ్రామాల్లో పేకాట కేంద్రాలు నడుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఓ పోలీసు అధికారికి ఈవిషయం తెలిసినప్పటికీ పేకాట కేంద్రాలను నిర్మూలించకుండా వారికి సహకరించి మామూళ్ళను దండుకున్నట్లు పోలీస్ వర్గాలే గుసగుసలాడటం అప్పట్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ప్రస్తుత తరుణంలో నాయకుల అండదండలతో పేకాట కేంద్రాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్న నిర్వాహకులు వివిద ప్రాంతాల్లో అక్కడక్కడ తమ మనుషులను ఉంచి ఎవరైనా అధికారులు అటువైపుగా వెళ్తే వారి సమాచారాన్ని తమ మనుషుల ద్వార తెలుసుకుని వారొచ్చేలోపు స్థావరాలను మార్చివేస్తున్నట్లు పలువురు వాపోతున్నారు.

***పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు..***
గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయంటూ గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాపులను తలపించేలా బెల్టు షాపులు నడుస్తున్నాయి. జనసంచారం అధికంగా ఉన్నటువంటి ప్రాంతాల్లో బెల్టు షాపులు ఉండగా వాటిలో క్వార్టరుపై రూ.20 నుండి రూ.30 వరకూ మద్యం ప్రియుల నుండి అదనంగా వసూలు చేస్తూనే అక్కడే గ్లాసులు నీరు టచింగుకు స్నాక్స్ సైతం అందుబాటులో ఉంచుతున్నప్పటికీ నివరించాల్సిన సంబంధితశాఖ చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పామిడి అసాంఘీక కార్యకళాపాలకు నిలయంగా మారనుందా.. అన్న సందేహాలు తలెత్తుతున్న నేపద్యంలో ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి పామిడికి నూతన సిఐని నియమించి అక్రమ ఇసుక రవాణ, ప్రకృతి సహజ సంపదైన కొండల్లో తవ్వకాలను అరికడుతూ మట్కా, పేకాట కేంద్రాలను నిర్మూలిస్తూ గంజాయి, కర్ణాటక మద్యం, బెల్టు షాపుల క్రయవిక్రయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు


ప్రత్యేక అలంకరణలో

**తాడిపత్రి, నవంబర్ 17:**
శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ కమ్యూనిటీ హాల్ నందు కార్తీకమాసం నాలుగవ సోమవారం పురస్కరించుకొని కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. బలిజ సంఘం నాయకులు మాసూలు ప్రసాద్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ఆవరణలోనున్న శ్రీ శివకామేశ్వరి, సీతారాముల ఆలయంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఘంటసాల గాన సభ పాటల కచేరిని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు ప్రసాద్, సుబ్రమణ్యం, వెంకటనారాయణ,జయ కృష్ణ, పూజారి గురు స్వామి, మల్లేష్, కృష్ణ రంగయ్య, కృష్ణయ్య, హరి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


వనభోజనాలు చేస్తున్న దృశ్యం

## రాప్తాడులో రేమండ్ వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం

### కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.. ఎమ్మెల్యే పరిటాల సునీత..

**ఆత్మకూరు, నవంబర్ 17 :**
రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో గతంలో జాకీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని సంకల్పించిన స్థలంలో నేడు వస్త్ర పరిశ్రమకు శ్రీకారం చుట్టామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. నాడు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో తోపుదుర్తి సోదరుల వసూళ్ల ప్రయత్నం కారణంగా జాకీ పరిశ్రమ రాప్తాడును వదిలి వెళ్ళిపోయిందన్నారు.తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదే కంపెనీ లేక ఇతర కంపెనీలను తీసుకొస్తానని, ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానం మేరకు ఈరోజు అదే స్థలంలో ప్రముఖ వస్త్ర కంపెనీ రేమండ్ పరిశ్రమను రు. 497 కోట్లు పెట్టుబడితో 4వేల మందికి ఉపాధి కల్పించే విధంగా పెట్టుబడులు పెట్టడం జరిగిందన్నారు . రాప్తాడు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన చంద్రబాబు నాయుడు ఎన్.డి.ఏ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రధాని మోదీజీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రపటాలకు సోమవారం రాప్తాడు సమీపంలో, గతంలో జాకీ పరిశ్రమకు, ప్రస్తుతం రేమాండ్స్ పరిశ్రమకు కేటాయించిన స్థలంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ కూటమి నాయకులకు పాలాభిషేకం నిర్వహించడం విశేషం. ఎప్పుడైనా పాలాభిషేకం కార్యక్రమాలు కార్యకర్తల ఆధ్వర్యంలో జరుగుతుంటాయి. రాప్తాడుకు వస్త్ర పరిశ్రమ వచ్చినందుకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం అరుదైన కార్యక్రమమే. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు గజమాలతో సత్కారం చేశారు



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత




కూటమి ప్రభుత్వం నాయకులకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత తనయుడు శ్రీరామ్ తదితరులు.
ఎమ్మెల్యే పరిటాల సునీతను గజమాలతో సత్కరించిన అభిమానులు


అంబాపురంలో కోటి సంతకాలు సేకరిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు

## వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ

**కనేకల్, నవంబర్ 17:**
కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలల ప్రైవేటీకరణ చేపడుతుందని దీన్ని వ్యతిరేకిస్తూ మండల వైఎస్ఆర్సిపి పార్టీ సోమవారం మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం కింద కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశం మేరకు కార్యక్రమం చేపట్టినట్లు వైసీపీ మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. డాక్టర్ కావాలని నిరుపేదల ఆశలను కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాల ప్రైవేటీకరణ చేసి పేదవారికి వైద్య విద్య అందని ద్రాక్షల చేయడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కోటి సంతకాలు సేకరించి ప్రజా వ్యతిరేకత చూపించడానికి దీనిని గవర్నర్ కి అందిస్తామన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా బిసి కన్వీనర్ వేమన, మారంపల్లి మారెన్న, నాగరాజు,వండరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డికి సన్మానం

### ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్..

**అనంతపురం రూరల్, నవంబర్ 17:**
ఎస్టి కమిషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సొళ్ళ బొజ్జి రెడ్డి, కమిషన్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకటప్ప ఇతర కమిషన్ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

# గరిశలపల్లి పంచాయతీలో వీధిలైట్లు ఏర్పాట్లు

**బత్తలపల్లి, నవంబర్ 17:**
మండలంలోని గరిశలపల్లి పంచాయతీలో ప్రజల సౌకర్యార్థం పంచాయతీ సర్పంచు మాదిరెడ్డి పద్మావతమ్మ వీధిలైట్లు వేయించారు. గరిశెనపల్లి పంచాయతీ పరిధిలోని గరిశెనపల్లి, జలాలపురం, నెత్తివారంపల్లి గ్రామాల్లో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె దృష్టికి తీసుకురావడంతో పంచాయతీ నిధులు రూ.1.30 వేలు వెచ్చించి 150 దీపాలను తెప్పించి ఆయా గ్రామాల్లోని వీధిలైట్లుకు ఏర్పాటు చేయించారు. కొన్ని పాడుబడిపోవడంతో వాటి స్థానంలో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మాదిరెడ్డి చెన్నారెడ్డి, నాగిరెడ్డి. శ్రీనివాసరెడ్డి బ్రదర్స్, ఆంజనేయులు, ఈశ్వరయ్య. సూరీ, వన్నూర్రెడ్డి, తాటిచెర్ల రామకృష్ణ, రంగారెడ్డి పాల్గొన్నారు.


జలాలపురంలో వీధిలైట్లు వేయిస్తున్న సర్పంచ్ మాదిరెడ్డి పద్మావతమ్మ,


వైకాపా జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణప్పను సన్మానిస్తున్న డి హెచ్‌డిఎస్ నాయకులు

# వైకాపా జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణప్పకు సన్మానం

**అమరాపురం, నవంబర్ 17:**
వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఏ. నారాయణప్పని డిహెచ్‌డిఎస్ నాయకులు స్నేహ పూర్వకంగా కలుసుకొని సోమవారం ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మార్ హనుమంతు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణప్ప మాట్లాడుతూ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దళిత గ్రామాల్లో పార్టీలకతీతంగావున్నసమస్యలను పరిష్కరించుటకు శాయశక్తుల కృషి చేస్తానని మరియు ఎస్సీ ఎస్టీ ల కోసం ఎల్లవేళలా అండగా ఉంటానని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, నరసింహామూర్తి, మల్లికార్జున్, గురుమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ వైకాపా అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో తేజదీప్తికి జిల్లా స్థాయి బహుమతి

**బత్తలపల్లి, నవంబర్ 17:**
భగవాన్ శ్రీసత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో బత్తలపల్లికి చెందిన విద్యార్థిని తేజదీప్తికి జిల్లా స్థాయి బహుమతి సాధించినట్లు విద్యాదరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం. లక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లుతో మాట్లాడుతూ శత జయంతి ఉత్సవాలు సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో దాదాపు 25వేల మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. అందులో బత్తలపల్లిలోని విద్యాధరి పాఠశాలకు చెందిన తేజదీప్తి జిల్లా స్థాయి బహుమతిని దక్కించుకున్నట్లు తెలిపారు. సోమవారం పుట్టపర్తిలో తేజదీప్తికి ట్రస్ట్ అధ్యక్షులు రత్నాకర్ ఆధ్వర్యంలో సభ్యులు చేతులు మీదుగా షీల్డ్ బహుమతిని అందుకున్నట్లు తెలిపారు. పిల్లలు భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు రత్నాకర్ అభినందించనట్లు తెలిపారు.



# విద్యారంగం అభివృద్ధికి ప్రాధాన్యం

### మంత్రి ఇన్‌ఛార్జి హరీష్ బాబు.. బత్తలపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం పరిశీలన..

**బత్తలపల్లి, నవంబర్ 17 :**
కూటమి ప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, విద్యార్థుల సంక్షేమం కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని ఆయన నియోజకవర్గం ఇన్‌ఛార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. సోమవారం బత్తలపల్లిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు విద్యార్థినులతో ముచ్చటించి, వారి చదువులు, పాఠశాలలో వారి అనుభవాలు, అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు.?మధ్యాహ్న భోజనం పరిశీలన పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. వంటశాలలోని పరిశు


పాఠశాలలోని ఆధార్ క్యాంపును పరిశీలిస్తున్న మంత్రి నియోజక వర్గ ఇన్చార్జి హరీష్ బాబు


బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన మంత్రి నియోజవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

భ్రత, ఆహార నాణ్యత, ముఖ్యంగా పౌష్టికాహార ప్రమాణాలపై ప్రధానోపాధ్యాయులు, సిబ్బందితో పూర్తి వివరాలు సేకరించారు. విద్యార్థులకు అందించే భోజనం అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని,ఈ విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలు, అవసరాలు, తక్షణ పరిష్కార మార్గాలపై సిబ్బందితో మాట్లాడారు. మెరుగైన వసతులు కల్పించడానికి అధికారులు తీసుకోవాల్సిన చర్యలను ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్శనలో భాగంగా, పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ సెంటర్‌ను కూడా హరీష్ బాబు పరిశీలించారు. విద్యార్థులు తమ ఆధార్ వివరాలను సక్రమంగా నవీకరించు కోవాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. ఈ అప్‌డేట్ వల్ల విద్యార్థులు ప్రభుత్వ పథకాలు,విద్యా ప్రయోజనాలను సకాలంలో పొందడానికి వీలవుతుందని తెలిపారు.?విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలంటే పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించడం మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రధాన కర్తవ్యమని హరీష్ బాబు పునరుద్ఘాటించారు.

# జడే శంకరేశ్వర స్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

### శివనామ స్మరణతో మారుమోగిన ఆలయం..

**అగళి, నవంబర్ 17:**
మండల కేంద్రంలోని చోళ రాజుల కాలం నాటి పురాతన శ్రీ జడే శంకరేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు హరహర మహాదేవ శంభో శంకరా అనే శివనామ స్మరణతో శంకరేశ్వర స్వామి ఆలయం మారుమ్రోగించారు. కార్తీకమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని వేకువజాము నుంచే ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం ఆరు గంటల నుంచే స్వామి వారికి అభిషేకాలు,రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి


కార్తీకదీపాలు వెలిగిస్తున్న మహిళలు


పంచామృత అభిషేకం చేస్తున్న అర్చకులు
ప్రత్యేక అలంకరణలో శ్రీజడే శంకరేశ్వర స్వామి

మహా నైవేద్యం సమర్పించి అర్చనలు విశేష పూజలు నిర్వహించారు.ప్రత్యేక అలంకరణలో శ్రీ జడే శంకరేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి, దామోదర నోములు నోచుకున్నారు.మహిళా భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జై జై శంకరేశ్వర స్వామి యువ భక్త బృందం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

**రోళ్ల, నవంబర్ 17 :**
ఆదివాసి ముద్దుబిడ్డ, జార్ఖండ్ డైనమేట్ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని మడకశిర మండలం టి.డి. పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భూతన్న ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న మాట్లాడుతూ బిర్సా ముండా గొప్ప స్వాతంత్ర సమరయోధుడని, భూమికోసం భుక్తి కోసం గిరిజన పుత్రుల బానిస బ్రతుకుల విముక్తి కోసం ప్రజల విశ్వాసాలతో ఆడుకుంటున్న బ్రిటీషర్లను


ఆదివాసుల వేశధారణలో విద్యార్థులు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు కె. భూతన్న

మిషనరీ అధికారులను మొత్తం జమీందారీ, భూస్వామి వ్యవస్థలపై తిరుగుబాటు చేయడానికి తన జాతిని జాగృత పరిచి తెల్లదొరలను ఊచకోత కోస్తూ వారిని తరిమి కొట్టిన వెన్ను చూపని గొప్ప వీరుడు భయం ఎరుగని ధీరుడు ఆయన పోరాట స్ఫూర్తి భారతదేశానికే మార్గదర్శకం అన్నారు. విద్యార్థులచే ఆయన జయంతి ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఎస్ ఎచ్ ఎం సూర్యప్రకాష్, సి. పి. రవీంద్ర, గవ్వల రామకృష్ణ, కరణం రఘునాథరావు, పరమేశ్వర్, సరిత, చైతన్య, ముబీనా విద్యార్థులు పాల్గొన్నారు.


ఎంపీడీవో జి. గంగాధర్‌ను సన్మానించిన ఉపాధిహామీ సిబ్బంది

# ఎంపీడీఓ గంగాధర్‌కు ఘన సన్మానం

### ఉపాదిహామీ సిబ్బంది

**అగళి, నవంబర్ 17 :**
అగళి మండలం ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి . గంగాధర్‌ను సోమవారం ఏపీఓ మంజునాథ్ ఆధ్వర్యంలో మండల ఉపాధి హామీ సిబ్బంది పూలమాలలు వేసి శాలఎలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గుడిబండ ఏఓ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పైన అగళి ఎంపీడీవోగా బదిలీ పై వచ్చినట్లు ఎంపీడీవో జి. గంగాధర్ తెలిపారు.సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ ప్రజాసేవ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో రాజేంద్రప్రసాద్,ఏపీ ఓ మంజునాథ్,హాళ్ళికెర పంచాయతీ సర్పంచ్ ముద్దరాజు,టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ కృష్ణప్ప, జెఈ ఈరప్ప,టెక్నికల్ అసిస్టెంట్లు దేవగిరి, రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ బాలాజీ,ఫీల్డ్ అసిస్టెంట్లు రంగనాథ్, శివరాజ్, జగన్నాథ్,మధు, హనుమంతరాయప్ప, జగదీష్,కృష్ణా నాయక్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముస్లిం మత పెద్దలు

# ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనం చెల్లించిన కూటమి ప్రభుత్వం

### తనకల్లు మండల ఇమాం, మౌజన్లు..

**తనకల్లు. నవంబర్ 17 :**
ఇమామ్ మౌజాన్లకు గౌరవ వేతనం విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కి తనకల్లు మండల ఇమాం మౌజన్లు ధన్యవాదాలు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడు ఇమాం మౌజన్ గౌరవ వేతనాలు విడుదల చేయలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట ఇచ్చిన 24 గంటలలోపే బకాయి ఉన్న గౌరవవేతనాలు 90 కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండలం ఇమామ్ మౌజాన్లు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమామ్ మౌజాన్ అధ్యక్షులు దుగునేపల్లి అలీ, మాజీ ఎంపీటీసీ మబ్బాషా, తెలుగుయువత నాయకులు షేక్ మహబూబ్, మైనారిటీ నాయకులు జియావుల్లా, రెడ్డిబాషా, మస్తాన్ వలి, నౌషాద్ మౌలానా,దస్తగిరి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**బత్తలపల్లి, నవంబర్ 17:**
మండలంలోని శివాలయాల్లో కార్తీకమాసంలో చివరి సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన సంఘమేశ్వరక్షేత్రం, కాటి కోటేశ్వరక్షేత్రంలతో పాటు మండల కేంద్రమైన బత్తలపల్లిలోని శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వరుని ఆలయం, పొట్లమర్రి, ముష్టూరులోని శివాలయాలు, డి.చెర్లోపల్లిలోని నాగసిద్దేశ్వరాలయం,దంపెట్ల చెన్నకేశవాలయం దేవాలయాలు సోమవారం శివనామస్మరణలతో మార్మోగాయి. ముఖ్యంగా బత్తలపల్లి లోని శ్రీ లలితా త్రిపుర సుందర సమేత ఓంకారేశ్వర ఆలయంలో చివరి సోమవారం రోజున కార్తీక దీపాల మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయాత్పూర్వం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆకాశదీపాన్ని వెలగించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్య ప్రకాష్ బాబు కోటి సుధా ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కేసు స్వామి ప్రత్యేక పూజలతో స్వామివారి మూలవిరాట్ ను అలంకరించి శివ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను వివరిస్తూ ఈ పూజలు అంగరంగ, నైవేద్య ప్రసాదాలతో జరుగుతున్నాయని ఆలయ శాశ్వత ధర్మకర్త తెలిపారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు దేవాలయ సముదాయంలో పిండి ముగ్గులు వేసి ఆపైన ఉసిరి, నిమ్మపండు తొక్కల్లో నేతిదీపారాధన చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయాల నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.


ప్రత్యేక అలంకరణలో ఓంకారేశ్వరుడు
బత్తలపల్లి శ్రీ లలితా త్రిపుర సుందరి సమేత ఓంకారేశ్వరుడు


ఓంకారేశ్వర ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

# మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

### ఐదుగురిపై కేసు నమోదు..

**బత్తలపల్లి, నవంబర్ 17:**
అప్పు, వడ్డీ చెల్లింపు విషయంలో తలెత్తిన వివాదం కారణంగా మనస్తాపం చెందిన ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన బత్తలపల్లి మండలం ఉప్పర్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన కూరే ప్రమీల, ఆమె భర్త ముత్యాలు.ఈమె ఐదు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన వడ్డే నెట్టికంటి అనే వ్యక్తికి రూ. 20,000 అప్పుగా ఇచ్చింది. అయితే,మూడు సంవత్సరాల వరకు వడ్డీ చెల్లించిన నెట్టికంటి,గత రెండు సంవత్సరాలుగా వడ్డీ చెల్లించకపోవడంతో వీరి మధ్య మనస్పర్థలు ఉన్నాయి.?ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో, ప్రమీల తన పొలంలో పనిచేయించుకున్న కూలీల డబ్బును వారి బంధువైన పెద్దక్కకు ఇచ్చింది.అయితే,ఆమె కూలీలకు డబ్బులు ఇవ్వలేదని భావించిన ప్రమీల,వడ్డీ విషయం మనసులో ఉంచుకుని వడ్డే వాళ్ళ తిరుగుతా ఉంటాది,ఇచ్చిన డబ్బులు తిరిగి ఇచ్చేది రాదు అంటూ ఆమెను ఉద్దేశించి దండించింది.?ఇంటి పక్కనే నివాసముండే నెట్టికంటి కోడలు హేమ,ఈ మాటలను అదే గ్రామంలో ఉండే ఆదిలక్ష్మికి చెప్పింది. దీంతో,వడ్డే వాళ్ళని అంటావని ఆదిలక్ష్మి ప్రమీలతో గొడవకు దిగింది. గొడవ పెరగడంతో ఆదిలక్ష్మి, ఆమె భర్త సుంకన్న ఇద్దరూ కలిసి ప్రమీలపై దాడి చేసి


ఆత్మహత్య చేసుకున్న కూరే ప్రమీల

కొట్టారు.?సాయంత్రం మరోసారి దాడి తరువాత,ప్రమీల కోడలు హేమను ఉద్దేశించి, ఎందుకు వారితో చెప్పినావని దండించింది. దీనికి ఆగ్రహించిన హేమ, బత్తలపల్లిలో నివాసముండే తన తల్లికి పరిచయం ఉన్న వ్యక్తిని ఉప్పర్లపల్లికి పిలిపించుకుంది. అదే రోజు సాయంత్రం పిలిపించుకున్న వ్యక్తి సహాయంతో హేమ, మరికొందరు కలిసి ప్రమీలను మరోసారి కొట్టి, అవమాన పరిచారని,ఈ వరుస దాడులు అవమానాలతో కూరే ప్రమీల తీవ్ర మనస్తాపం చెందింది.అదే రోజు రాత్రి తన ఇంట్లోని ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుమారుడు సంజీవ రాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమీలను కొట్టి, ఆమె ఆత్మహత్యకు కారణమైన ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఇన్చార్జి సీఐ రెడ్డప్ప(ధర్మవరం టూ టౌన్) ఉప్పరపల్లి గ్రామానికి చేరుకుని ప్రమీల మృతికి గల కారణాలు తెలుసుకొని బాధ్యులపై తప్పక చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని తెలిపి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


సంఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్న ఇంచార్జ్ సిఐ రెడ్డప్ప

# బిజెపితోనే దేశాభివృద్ధి


**కోసిగి, నవంబర్ 17:**
బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమని మండల బిజెపి అధ్యక్షులు జడ్లయ్యగారి ఈరన్న అన్నారు. సోమవారం స్థానిక బిజెపి కార్యాలయంలో బీహార్ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడంతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ గ్రామాన బిజెపి జెండా కు ఆదరణ పెరుగుతుందన్నారు. బిజెపి ఆదోని డివిజన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ప్రతి గ్రామాన బిజెపి జెండా ఎగరవేస్తామన్నారు. బిజెపి పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో బిజెపి పార్టీని ఆదరించి , అధికారం చేపట్టే విధంగా కృషిచేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తమ్మారెడ్డి , మారెన్న , రాజు , వీరేష్ , కృష్ణ ,శీను , హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

# మేకడోణలో చిరుత పులి సంచారం..

## భయాందోళనలో గ్రామస్తులు ..
## పట్టించుకోని అటవీ శాఖ అధికారులు ..

**పెద్దకడబూరు, నవంబర్ 17 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోణ గ్రామ శివారుల్లో సల్లమ్మ వంక పరిసర పొలాల్లో చిరుత పులి సంచారంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. గత వారం రోజుల నుంచి సల్లమ్మ వంక పరసర ప్రాంతాల పొలాలలో చిరుత పులి సంచరిస్తుందని సోమవారం రైతులు విలేకరుల ముందు వాపోయారు. పొలాల వెంబడి చిరుత పులి సంచరిస్తుండడంతో తమ పొలాలకు వెళ్లాలంటే భయమేస్తుందని తెలిపారు. ఎక్కడ తమపై దాడి చేస్తుందేమోనని గ్రామ రైతులు ప్రతిరోజు ఉదయం తమ పంట పొలాలకు వెళ్లాలంటే ప్రాణాన్ని గుప్పట్లో పెట్టుకొని భయాందోళనతో వెళ్లాల్సి వస్తుందని, ఈ చిరుత పులి నుండి రక్షణ కల్పించే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చిరుత పులి సంచారంపై అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడంలేదని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఆర్. హుస్సేన్



బాషా ఆరోపించారు. ప్రాణాలు పోతే తప్ప ఈ చిరుత పులి నుంచి ప్రజలకు రక్షణను కల్పించరా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అటవీశాఖ అధికారులు స్పందించి చిరుత పులిని బంధించి మేకడోణ గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.


బెల్లం టీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు-అప్నా శేఖర్

# బెల్లం టీ ప్రారంభం

## ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి సీనియర్ నాయకులు-అప్నా శేఖర్

**ఎమ్మిగనూరు, నవంబర్ 17:**
ఎమ్మిగనూరు పట్టణంలో ఏర్పాటుచేసిన బెల్లం టీ స్టాల్‌ను నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త అప్నా శేఖర్ హాజరయ్యారు. యువత ముందుండి వ్యాపారపరంగా అభివృద్ధి చెందినప్పుడు ఆర్థిక అసమానతలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ సి.దస్తగిరి ,నాగేష్, టిడిపి నాయకులు శంకర్ గౌడ్, బండేనవాజ్ , కరీముల్లా, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బెల్లం టీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు-అప్నా శేఖర్

# అధ్వాన్నంగా ధనాపురం - హొళగుంద రోడ్డు

## సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ..

**ఆదోని, నవంబర్ 17:**
హొలగుంద రోడ్డు గుంతల మయంగా ఉందని వెంటనే కొత్త రోడ్డు నిర్మించాలని కోరుతూ ప్రజలు పెద్ద ఎత్తున సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, రాష్ట్ర కార్యదర్శి బాలు, గ్రామ ప్రజలు వీరేష్ రవి మహానంది మాట్లాడుతూ ఆదోని మండల పరిధిలోనీ నుండి ధనాపురం నుండి హొళగుంద వరకు 28 కిలోమీటర్ల మేర గుంతల మాయమై అధ్వానంగా ఉంది గ్రామంలో 8 సంవత్సరాల నుండి ధనాపురం నుండి హొళగుంద వరకు 28కి. మీ మేర గుంతలమయమై అధ్వాన్న స్థితిలో ఉన్నందున అత్యావసర సమయంలో అంబులెన్స్ రాకపోకలు కొనసాగించడానికి ఆలస్యమవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుగుండా ప్రజలు రద్దీగా తిరుగుతుంటారు. ప్రజలు ఉపాధి పనుల కోసం మరియు విద్యార్థులు స్కూళ్లకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు గుంతలమయం కావడంతో ప్రమాదాలు జరిగి తీవ్ర గాయాలైన అధికారులు స్పందించడం లేదు. కావున తమరు రోడ్డు సమస్యను ఈ పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతూ, సబ్ కలెక్టర్ సార్



ధర్నా చేస్తున్న ప్రజలు

గారికి వినతి పత్రం అందజేశారు. వచ్చే నెలలో పనులు మొదలు పెట్టి జనవరి లోపు ధనాపురం హొళగుంద వరకు రోడ్డు వేపిస్తాం అని సబ్ కలెక్టర్ సార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవి,వీరేష్,కిరణ్,నవీన్, నిఖిల్,చుట్టూ పక్కల గ్రామ ప్రజల పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాజేసిన మాజీ వీఆర్వోపై చర్యలు తీసుకోవాలి

## ప్రజా గ్రీవెన్స్‌లో సీపీఐ వినతి

**పెద్దకడబూరు, నవంబర్ 17:**
పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వ భూములను కాజేసిన మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సోమవారం పెద్దకడబూరులోని మండల తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో సీపీఐ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ లలిత కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కమిటీ సభ్యులు రాజు, సహాయ కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ కల్లుకుంట గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 514 భూమిలో నిరుపేదలైన దళితులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ నిరుపేదలను మోసం చేసి పెత్తందార్లకు భూమిని కట్టబెట్టారని ఆరోపించారు. ఇలా గ్రామంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసి అమ్ముకొని అక్రమంగా డబ్బులు సంపాదించినారన్నారు. నిరుపేదలైన దళితులు భూమి లేక కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి, దళితులను సాగుబడిలోకి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు మాదిగ చిన్నన్న, మాదిగ మల్లెమ్మ, మాదిగ అబ్రహం, మాదిగ సుందరం, చాకలి బతకన్న, బోయ ఉసేని, వడ్డే గంగన్న తదితరులు పాల్గొన్నారు.


మాజీ వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**ఆదోని, నవంబర్ 17:**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ


ప్రజల సమస్యలు వింటున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు రామకృష్ణ , ఇబ్రహీం లు పాల్గొన్నారు.

# యాత్రికుల దుర్మరణం దురదృష్టకరం

## ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ..

**ఆదోని నవంబర్ 17:**
ఉమ్రా యాత్రికుల బస్సు ప్రమాదంపై డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన యాత్రికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢసానుభూతిని తెలియజేశానేజ ఈ ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే



కోరారు. యాత్రికుల భద్రతకు మరింత బలమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరల జరుగకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబాలకు అల్లాహ్ ధైర్యం ప్రసాదించాలని దువా చేశారు. ఈ దుర్ఘటనపై మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి దిగ్భ్రాంతి చెందారు. మృతుల కొరకు దువా చేస్తూ, మృతులకు కుటుంబాలకు అల్లాహ్ మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు

# రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

**కౌతాళం, నవంబర్, 17 :**
కౌతాళం గ్రామానికి చెందిన శరణ్ (15) రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇద్దరు యువకులు శుక్రవారం రోజున ఆదోని వెళ్లి వస్తుండగా ఎల్ఎల్సీ కాలవ వద్ద గడ్డివాము ట్రాక్టర్ ఎదురు రావడంతో తప్పించబోయి కాలువ దిమ్మెకు తగిలి పడిపోయారు. గాయాలైన యువకులను ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. బైక్ ప్రమాదంలో శరణ్ తలకు బలమైన గాయం తగలడంతో కోమలో వెళ్లి మూడు రోజులపాటు మృత్యువుతో పోరాడుతూ సోమవారం మరణించాడు. చరణ్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. పోలీసులు పోస్టుమార్టం చేసి కేసు పై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా కారు యాక్సిడెంట్ ద్వారా ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. ఎల్ ఎల్ సి కాలవ దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులు , స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


చరణ్ (ఫైల్ ఫోటో)

# శ్రీశైలంలో వైభవంగా లక్ష దీపోత్సవం

## పుష్కరిణి హారతి..

**శ్రీశైలం, నవంబర్ 17:**
కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీశైలంలో వైభవంగా లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి నిర్వహించారు. లోకకల్యాణం కోసం దేవస్థానం వారు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంగణమంతా దీపాలు ఏర్పాటు చేయటంతో దీపాల వెలుగులో నిండిపోయింది. సోమవారం సాయంత్రం శ్రీస్వామి, అమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇచ్చారు. శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు తీసుకువచ్చి విశేషంగా పూజాదికాలు జరిపారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా ఇచ్చారు . ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి,నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి ఇచ్చారు. ఈ విశేష కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు దంపతులు, ఆలయ అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**దశహారతులు - దర్శనఫలం**

ఓంకారహారతి : పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడతాయి. సకల శుభాలు కలుగుతాయి.

నాగహారతి : ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి. సంతానం కలుగుతుంది.

త్రిశూలహారతి : త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడతాయి.


కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నందిహారతి : నందిహారతిని దర్శించడం వలన భయం, దుఃఖము ఉండవు. ఆనందం, ఉత్సాహం లభిస్తాయి.

సింహహారతి : సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.

సూర్య హారతి : సూర్య హారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లభిస్తుంది.


చంద్రహారతి : చంద్రహారతి దర్శించడం వలన మనశ్శుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

కుంభహారతి : కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదలు కలుగుతాయి.

నక్షత్రహారతి : నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది.

కర్పూరహారతి : ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి పురాణాలు చెబుతున్నాయి.


క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు. దీపాలు వెలిగిస్తున్న భక్తురాలు, చిన్నారులు


కోటి దీపకాంతుల వెలుగులో పుష్కరిణి. దశవిధ హారతులు ఇస్తున్న అర్చకులు. దీపాలు వెలిగిస్తున్న భక్తులు


మాట్లాడుతున్న సీఐ దస్తగిరి

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

## సీఐ దస్తగిరి..

**ముద్దనూరు, నవంబర్ 17:**
ప్రతి ఒక్కరు చట్టాలను గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని సిఐ దస్తగిరి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో సోమవారం మహిళా చట్టాలపై, సీఐ దస్తగిరి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మహిళా చట్టాలు చాలా పకడ్బందీగా ఉన్నాయని, వాటిని సద్వినియం చేసుకునేందుకు మీ తల్లిదండ్రులకు ఈ చట్టాలు గురించి వివరించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, సంబంధిత పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


యంత్రాలు పంపిణీ చేస్తున్న కూటమి నేతలు

# పట్టు రైతులకు యంత్రాలు పంపిణీ

**రామకుప్పం, నవంబర్ 17:**
పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు యంత్రాలను సబ్సిడీ ద్వారా కూటమి నేతలు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక శ్రీ శక్తి భవనం వద్ద పట్టు పరిశ్రమ రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ పవర్ స్పేయర్, గడ్డి కోత యంత్రలు, ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం రాయితీ పంపిణీ చేశారు. రైతులకు అవసరమైన క్రిమిసంహారక మందులను అందజేశారు. రెండు లక్షల 2 లక్ష ఇరువై వేల రూపాయలు విలువచేసే యంత్రాలను సబ్సిడీ ద్వారా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ సహాయక సంచాలకులు మోహన్ బాబు, రాష్ట్ర నేత మునస్వామి, మండల అధ్యక్ష, మాజీ వెంకటరమణ, ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, రామ్మూర్తి, చలపతి, రఘు, గంట్లప్ప గౌడు,రవి రెడ్డి ,మహమ్మద్ రఫీ,ముని రెడ్డి ,మంజునాథ్ రెడ్డి, కోదండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూజిత

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**రామకుప్పం, నవంబర్ 17:**
మండలంలోని విజలాపురం ఎస్టి ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి పూజిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు అందించుకోవాలన్నారు. ప్రధానంగా సికిల్ సెల్ అనిమియా రక్త పరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి పిల్లలకు ఉచితంగా మందులు పంపించేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వలసలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు, ఏఎన్ఎం శైలజ, సంధ్య, కావ్య, లావణ్య, ఆశ వర్కర్లు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏనుగుల దాడుల్లో పంటల నష్టం

**రామకుప్పం, నవంబర్ 17:**
మండలంలోని ననియాల తాండ గ్రామ సమీపంలోని రైతుల పండిస్తున్న పంటలను ఆదివారం రాత్రి జంట ఏనుగులు తొక్కి నాశనం చేశాయి. గ్రామానికి చెందిన దశరథ నాయక్, సామి నాయక్ ,రవి నాయక్, నాగరాజు నాయక్ లకు చెందిన వరి, రాగి, టెంకాయ చెట్లు పంటలను తిన్నంత తిని అపార నష్టం కలిగించాయి. స్థానిక రైతులు పంట పొలాల వైపు వెళ్లేందుకు ఏ సమయంలో ఏనుగులు దాడులు చేస్తాయో నని భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల ఏనుగుల దాడుల్లో పశువుల కాపరులు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. అటవీ శాఖ అధికారులు అటవీ సమీప రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏనుగుల దాడుల్లో నష్టమైన పంటలకు పరిహారం ఇవ్వాలని బాధిత రైతులు కోరుతున్నారు.


ఏనుగుల దాడుల్లో నష్టమైన వరి పంట

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**దువ్వూరు, నవంబర్ 17:**
కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా మండల పరిధిలోని పాత దువ్వూరులో భీమలింగేశ్వర స్వామి ఆలయం నందు,నీలాపురం గ్రామ సమీపంలో వున్నా కొండ్రాయఈశ్వర స్వామి ఆలయంనందు,పుల్లారెడ్డి పేట, చింతకుంట, గుడిపాడు, పెద్దజొన్నవరం, పెద్దసింగనపల్లె, గొల్లపల్లె, కానగూడూరు, ఇడమడక గోపులాపురం గుండాల ఈశ్వర స్వామి, నల్లమల్ల అడవులలో వెలిసిన మల్లెగుండేశ్వర స్వామి శివఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అన్ని శివాలయాలలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జిల్లెల్ల గ్రామంలో వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల సహాయంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్తీక సోమవారం రోజున చేసే ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయడంవల్ల ఏడు జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు, శివయ్యకు ప్రీతి పాత్రమైన మాసం కార్తీక మాసం మొత్తం శివయ్యకు ప్రీతికరమైన నది అందులో కార్తీక సోమవారాని కి ప్రత్యేకత ప్రాముఖ్యత ఉంది. ఉపవాసం ఉండి శివయ్యకు ప్రత్యేక పూజల చేస్తే పాపాలు తొలగిపోతాయి. మోక్షం లభిస్తుందని పురాణం చెబుతుందని, కార్తీక సోమవారం శివాలయాలను దర్శించడం శివయ్యకు అభిషేకం చేయడం దానధర్మాలు చేయడం దీపారాధన చేయడం వంటివి భక్తులు చేస్తారని కార్తీక సోమవారం అయితే అది శుభ ఫలితాలకు సాంకేతికమని పండితులు చెబుతారు. కార్తీక మాసంలో పురాణం చదవడం వినడం కూడా మంచిదని పండితులు చెబుతూ ఉంటారు. రాత్రికి వివిధ గ్రామాలలో హరి భజన కోలాటం నిర్వహించారు.


కార్తీక సోమవారం సందర్భంగా శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేస్తున్న భక్తులు

# మంగపట్నంలో ఉచిత పశు వైద్య శిబిరం

**ముద్దనూరు, నవంబర్ 17:**
మండల పరిధిలోని మంగపట్నం గ్రామంలో సోమవారం పశువైద్యాధికారి వాసా శ్రీనివాస సిబ్బందితో కలిసి ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రాష్ట్రయ గోకుల్ మిషన్, పశు సంవర్ధక శాఖ, పశు గణభివృద్ధిసంస్థ, ఆధ్వర్యంలో పశువులగర్భకోశ వ్యాధుల, చూడి నిర్ధారణ. శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 15 గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్స, 15 గేదెలకు చూడి నిర్ధారణ పరీక్షలునిర్వహించిన అనంతరం 50 దూడలకు నట్టల నివారణ మందులు త్రాపించడం, అలాగే గేదలకు ఖనిజాలవణ మిశ్రమ ఇటుకలు, ఎముకల పొడి పాకెట్స్ పాడి రైతులకు అందజేయడం జరిగిందని డాక్టర్ వాసా శ్రీనివాస పేర్కొన్నారు. అంతకు ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన పశుగానాభివృద్ధి సంస్థ కడప జిల్లా ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, లింగనిర్ధారిత వీర్యం యొక్క ప్రాముఖ్యత, వాటి వినియోగం గురించి పాడి రైతులకు వివరించారు. అలాగే ప్రాంతీయ పశువైద్యశ్యాల ఇంచార్జ్ సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస దూడల యాజమాన్యం, పశుపోషణలో మెలకువలు, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారతి పశువైద్య సహాయ శస్త్రచికిత్సకురాలు పశుచికిత్సాలయం కొత్తపల్లి పాల్గొన్నారు.


పశువైద్య శిబిరం నిర్వహించిన పశువైద్యాధికారి వాసా శ్రీనివాస


పశువుల యజమానులకు మందులు అందిస్తున్న పశువైద్యాధికారి వాసా శ్రీనివాస

## అన్నదాత సుఖీభవ, రైతు భరోసా

# రాష్ట్ర వాటా పెండింగ్ పెట్టవద్దు

## రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ..

**దువ్వూరు, నవంబర్ 17:**
అన్నదాత సుఖీభవ, రైతు భరోసా రాష్ట్ర వాటా పెండింగ్ పెట్టకుండా 9000 వేల రూపాయలు చెల్లించాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. దువ్వూరులో రైతు సేవా సమితి మండల అధ్యక్ష,కార్యదర్శులు కటారి రాఘవేంద్ర, కృష్ణయ్య , రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ మాట్లాడుతూ అధిక వర్షాలతో రైతు రాష్ట్రంలో పైర్లు పెట్టుకునే అవకాశం లేకుండా పెట్టిన పైర్లు సరిగా పండక, పకృతి వైపరీత్యాన్ని ఎదుర్కొని రైతు పండించిన ఉల్లి, మొక్కజొన్న వంటి పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుకు పెండింగ్‌లో ఉన్న 9000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే ప్రయత్నం చేయకుండా పీఎం కిసాన్ 2000తో పాటు రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు రైతుకు ఈనెల 19వ తేదీ అందజేస్తామని ప్రకటించడం చూస్తుంటే రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో ఒకేసారి చెల్లించి తన కుటుంబంతోపాటు అందరి ఆకలి తీర్చే రైతుకు దశలవారీ విధానం అవలంబించడం మిగతా 4000 రైతుకు చెల్లిస్తాడా లేక గత సంవత్సరం మాదిరి ఎగరగొడతాడని రైతులు ఆందోళన చెందుతున్నారు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు పూర్తిస్థాయి అన్నదాత సుఖీభవ చెల్లించి రైతుల ఆందోళన తీర్చాలని అన్నారు.


మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

# ప్రాచీన అవధూత ఎర్రమయ్య స్వామి

## అవధూత ఎర్ర రామయ్య స్వామికి ప్రత్యేక పూజలు ..

**ప్రొద్దుటూరు , నవంబర్ 17**


అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

ప్రొద్దుటూరు రామేశ్వరంలోని శ్రీశ్రీశ్రీ అవధూత ఎర్ర రామయ్య స్వామి ఆలయం లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది సంఖ్యలు భక్తులు పాల్గొని స్వామి ఆశీర్వాదం కోసం తరలి వచ్చారు. సుమారు 2000 భక్తులకు ఈ సందర్భంగా కోనేటి జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం అల్పాహార భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ .పొట్ల గుర్తి దగ్గర వెంకటాపురం నందు 1937 అవధూత ఎర్ర మయ్య స్వామి శివ ఏకమయ్యారు.ప్రాచీన కాలంలో ఆయన స్మరించుకుంటూ సుమారు 65 సంవత్సరంల కిందట రామేశ్వరం దేవాలయ యందు ప్రక్కన ఆయన సమాధి నిర్మించారన్నారు. కమిటీ సభ్యులు.కోనేటి రామకృష్ణారెడ్డి. కోనేటి సుధాకర్ రెడ్డి. మల్లెల వెంకటనారాయణ రెడ్డి. వద్ది శ్రీను. గంజి శీను. జెసిబి శంకర్. లోకేష్. కామునూర్ రమణారెడ్డి. రవి అన్న. మల్కిరెడ్డి సాయికుమార్ రెడ్డి , పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు


అవధూత ఎర్ర రామయ్య స్వామి సమాధి

# ప్రసన్న చౌడేశ్వరి నూతన విగ్రహ ప్రతిష్ఠ

**రామకుప్పం, నవంబర్ 17:**
మేజర్ పంచాయతీలోని మిట్టపల్లి గ్రామం వద్ద ప్రసన్న చౌడేశ్వరి నూతన విగ్రహ ప్రతిష్టాపన ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించినట్లు ఆలయ నిర్వహణ తెలిపారు. ఈ సందర్భంగా 21న సాయంత్రం గోపూజ, గంగపూజ, గణపతి పూజ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు, భజన కార్యక్రమం, 22న ఉదయం గణపతి పూజ, చౌడేశ్వరి దేవి ప్రధాన కలశమునందు ఆహ్వానం హెూమాలు, మహా మంగళహారతి, అన్నదానం, భజన కార్యక్రమం, 23న చౌడేశ్వరి అమ్మవారి మూల విరాట్ ప్రతిష్టాపన మహెూత్సవం, అన్నదానం హరికథ కాలక్షేపం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.


చౌడేశ్వరి అమ్మ విగ్రహ ప్రతిష్టకు ముస్తాబు అవుతున్న ఆలయం

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులు పరిష్కరించాలి

## తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి.. ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి..

**దువ్వూరు, నవంబర్ 17 :**
తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి ఎంపీడీవో సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి ఏపీఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

# చంద్రన్న చికిత్స (104)వాహనంలో వైద్య తీసుకోండి

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్..

**బద్వేల్, నవంబర్ 17:**
బద్వేల్ మండలం తోట్టిగారిపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, రాజుపాలెం సచివాలయం పరిధి లోని అప్పరాజుపేట లో 104,లేప్రోసి కేస్ డిటెక్షన్ క్యాంపైన్లు మరియు సంక్రమణ అసంకరమైన వ్యాధులు సర్వేలో పాల్గొనడం అయినది, ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజష్ కుమార్ మాట్లాడుతూ, 104 చంద్రన్న చికిత్స వాహనం నందు రక్తపోటుకు షుగర్ వ్యాధులకు సంబంధించినటువంటి వైద్యం చేయబడునని మరియు క్యాన్సర్ కు సంబంధించినటువంటి ప్రతి 30 సంవత్సరాల పైబడిన అందరికి కూడా పరీక్షలు చేయించుకొని తొందర్లో వ్యాధి లక్షణాలు ఉన్నటువంటి పై హాస్పిటల్ కు తెలియజేసి మెరుగైన వైద్యం అందించ బడునని తెలియజేయడమైనది, అదేవిదంగా పాఠశాల, అంగన్వాడీ సెంటర సందర్శించి బాల బాలికల వైద్య పరీక్షలు నిర్వహించడమైంది ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, బి. వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రవతి, హెల్త్ సూపెర్వైజర్ కె. వెంకటమ్మ 104 సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ అధికారులు రాధ,ఏఎన్ఎం విజయ శాంతి, టీబీ సూపర్ వ్టైసోర్ ప్రసాద్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


# గంగమ్మ దేవాలయం పనులు ప్రారంభం

**కౌతాళం, నవంబర్, 17 :**
కౌతాళం మండల కేంద్రంలో నూతనంగా దేవాలయం నిర్మాణనికి పూజ కార్యక్రమం చేపట్టారు. కౌతాళం గంగపుత్ర సంఘం బెస్త కులస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో తిరిగి గంగపుత్ర కులస్తులను కలిసి వారి సహాయ సహకారాలు అందించాలని కోరతామన్నారు. గంగాదేవి దేవాలయం నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని బెస్త కులస్తులు కోరారు


కౌతాళంలో గంగమ్మ ఆలయం నిర్మాణానికి పూజలు చేస్తున్న బెస్త కులస్తులు

# పార్లపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ పర్యటన

**ఎమ్మిగనూరు, నవంబర్, 17 :**
ఎమ్మిగనూరు మండలంపరిధిలో పార్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి సోమవారం పర్యటించారు. ముందుగా శ్రీ శ్రీ శ్రీ గిడ్డంజనేయ స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. పార్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం, రైతు సేవా కేంద్రం, అంగన్‌వాడి సెంటర్-4, కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి, గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో ఉన్న ఒక టీడీపీ కార్యకర్తను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, గ్రామ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి


రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి . విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

# సిఐఐ సమ్మిట్‌పై ప్రశంసలు

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..

**పాతపట్నం, నవంబర్ 17:**

విశాఖపట్నంలో జరిగిన 30వ సిఐఐ సమ్మిట్ పై ప్రభుత్వ చర్యలను ప్రశంసిస్తూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) కీలక వ్యాఖ్యలు చేశారు. పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంజీఆర్ మాట్లాడుతూ"సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ డైనమిక్ నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ ఈ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలిగింది. 13 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు ఆమోదం పొందడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిక్సూచిగా నిలిచింది. దీని ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు వచ్చింది అనడం అతిశయోక్తి కాదు" అన్నారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టిని ప్రత్యేకంగా ప్రశంసించిన ఆయన"పరిశ్రమలను గిరిజన ప్రాంతాలకు విస్తరించే దిశగా ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలు అభినందనీయం. మేడ్ ఇన్ ఏపీ బ్రాండ్‌కు ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చింది. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు మరింత బలం చేకూర్చే మైలురాయి" అని పేర్కొన్నారు.సమ్మిట్ ప్రాధాన్యతపై మాట్లాడుతూ"సిఐఐ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల రంగంలో కొత్త దిశలో అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్రను పెట్టుబడుల కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రశంసనీయం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తీసుకున్న నిర్ణయాల వల్ల అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంపై విశ్వాసం పెంచుకున్నాయి" అని అన్నారు."త్వరలోనే ఆంధ్రప్రదేశ్ దేశంలో నంబర్ వన్ పెట్టుబడి గమ్యస్థానంగా ఎదగడం ఖాయం" అని ఎంజీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.సమ్మిట్ ద్వారా భారీ పెట్టుబడులు రప్పించి రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికినందుకు నాయకులు ప్రభుత్వం చర్యలను అభినందించారు.ఈ సమావేశంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నదానానికి విరాళం అందిస్తున్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు

# ఘనంగా శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం 82వ వార్షికోత్సవం

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..

**పాతపట్నం, నవంబర్ 17:**

పాతపట్నం మండలం సోద గ్రామంలో శ్రీ నీలకంటేశ్వర స్వామివారి 22వ వార్షికోత్సవ మహొత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సోమవారం మహొత్సవాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఎంజిఆర్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి రూ.10,000 విరాళం ప్రకటించి ఆలయ ట్రస్టుకు అందజేశారు. గ్రామ ప్రజల నుండి ఎమ్మెల్యే ఎంజీఆర్కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ" గ్రామ ప్రజల విశ్వాసం, ఐక్యత, సేవాభావంతో 22 ఏళ్లుగా నిరంతరంగా జరుగుతున్న ఈ మహొత్సవాలు సోద గ్రామ ఆధ్యాత్మిక సాంస్కృతిక సంప్రదాయాలకు నిదర్శనం," అని పేర్కొన్నారు. భక్తుల కోసం చేస్తున్న సేవలకు ఆలయ కమిటీని అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువత, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



భజన చేస్తున్న భక్తబృందం.
అన్నదానం చేస్తున్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు

# పాతపట్నం సమస్యల పరిష్కారానికి కృషి

## కొరికాన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు..
## జనసేన పార్టీ బలోపేతానికి చర్యలు ..
## సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ ..
## జనసేన నాయకులు కొరికాన భవాని..

**ఎల్ఎన్ పేట, నవంబర్ 17**





పాతపట్నం నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని సుడా చైర్మన్ కొరికాన.రవికుమార్ తెలిపారు.సోమవారం మండలంలోని మిరియాపల్లి గ్రామం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కూటమి ప్రభుత్వం గ్రామాలు మౌళిక సౌకర్యాలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.జనసేన పార్టీ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో సమస్యలు గుర్తించి వాటికి అనుగుణంగా గా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులు తో నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకురాలు కొరికాన.భవాని ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.జనసేన పార్టీ విధానాలు పట్ల ఆకర్షితులై పార్టీ లో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని, వారిని పార్టీలో చేర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.గ్రామస్థాయి నుండి కార్యక్రమాలు చేపట్టి పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.ఇప్పటికే తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.కొరికాన ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో సేవాకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.త్రాగునీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.యువత ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.నిరుద్యోగ యువత వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వీటితో పాటు సామాజిక, ఆద్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.నియోజకం పరిధిలోని మండలాల్లో అయ్యప్ప స్వాములు సామూహిక మహా పడి పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భవిత్యలో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అక్రమ నిర్మాణాన్ని తొలగించండి

## అక్రమ నిర్మాణంపై గ్రీవెన్‌లో బాధితుల ఫిర్యాదు .. జిల్లా కలెక్టర్ ఆదేశాలు..

**సంగం, నవంబర్ 17:**

సంఘం పంచాయతీ పరిధిలోని పంట కాలవ పై నిర్మాణాలు జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగిచ్చేయాలని ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణం మొదట్లోనే కట్టడాలను తొలగిస్తే తప్ప పూర్తయిన తర్వాత తొలగించడం సాధ్యం కాదని బాధితులంతా కలెక్టర్‌కు వెల్లడించారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులు పంట కాలువపై నూతనంగా ఏర్పాటు చేసిన కట్టడాలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీన పరుచుకోవాలన్నారు. పట్టా ఇచ్చి ఉంటే రద్దుపరిచాలని ఆదేశించారు.


**అక్రమ కట్టడాలపై నివేదిక ఇవ్వండి**

జాతీయ రహదారి పక్కన రోడ్డు ఆనుకొని అక్రమ నిర్మాణం జరుగుతున్న పనులను ఆపి వాటికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని సంగం తహసీల్దార్ సోమల నాయక్ ఆదేశించారు. అక్రమ నిర్మాణాలపై స్పందించి అవసరమైన నివేదిక ఇవ్వాలని వీఆర్వోను మండల సర్వేయర్లను తహసీల్దార్ సోమల నాయక్ ఆదేశించారు. ఈ సందర్భంగా సోమ్లా



మాట్లాడుతున్న సంగం తహసీల్దార్ సోమల నాయక్

నాయక్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏదైనా నిర్మాణం కట్టాలంటే అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమి అమ్మితే శిక్ష తప్పదని తెలిపారు. ఇరిగేషన్ రెవెన్యూ అధికారులకు సహకారం అందిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



అధికారులతో మాట్లాడుతున్న సంగం తహసీల్దార్ సోమల నాయక్. వినతిపత్రం అందిస్తున్న స్థానికులు

# రోడ్డు నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

## అధికారులు, గ్రామస్థులతో సమీక్ష ఒప్పించిన ఎమ్మెల్యే అమర్.. రెండ్రోజుల్లో ప్రారంభం కానున్న పనులు

**గంగవరం, నవంబర్ 17:**

పెద్దపంజాణి మండలంలోని రాయలపేట పంచాయతీ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు అడ్డంకులు తొలిగాయి. ఈ పనులకు సంబంధించి అధికారులు, నిర్వాసితులతో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణకు కొంతమంది అభ్యంతరాలు తెలుపుతుండడంతో నాలుగు రోజుల క్రితం రాయలపేట గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. దీంతో అందరి సమ్మతముతోనే పనులు జరుగుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని



గ్రామస్తులతో మాట్లాడుతున్న శాసనసభ్యులు అమరనాథ రెడ్డి



గ్రామస్తులతో మాట్లాడుతున్న శాసనసభ్యులు అమరనాథ రెడ్డి

ఆయన సర్దిచెప్పారు. అయితే పలువురికి విస్తరణ సందర్భంగా తమ ఇల్లు అంగళ్లు అధిక శాతం తొలగించాల్సి ఉంటుందనే ఆందోళన నేపథ్యంలో రెవెన్యూ మరియు ఆర్ అండ్ బి అధికారులతో పాటు గ్రామస్తులతో సమావేశం నిర్వహించి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఎట్టకేలకు రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులందరూ సమ్మతించడంతో బుధవారం నుంచి పనులు జరిగేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమీక్షలో తహసీల్దార్ హనుమంతు నాయక్, ఆర్అండ్బీ డీఈ ధనలక్ష్మి, ఏఈ ఆదికేశవులుతో పాటు సిబ్బంది మరియు రాయలపేట వాసులు ప్రకాషం శెట్టి, శివయ్య శెట్టి, రమేష్, లక్ష్మి నారాయణ శెట్టి, రెడ్డెప్ప శెట్టి, నోమురాజు, చంద్రయ్య, రవి, బాలు, బుద్ధు, జిలాని,షౌకత్ మార్కొండయ్య, బాలాజీ, చలపతి తదితరులున్నారు.

# అనంత శివమయం..

## శంభో శంకర హర హర మహాదేవ ..

**అనంతపురం కల్చరల్, నవంబర్ 17:**

కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని నగరంలోని శైవ క్షేత్రాలలో బాబా మందిరాలలో కార్తీక దీపోత్సవాలతో ఆలయాలు సువర్ణ భూషితముగా తేజోమయమయ్యాయి. ఒకటవ రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో విశేష పూజలు అభిషేకాలను నిర్వహించారు. శారద నగర్ లోని శ్రీ శృంగేరి శంకరమఠం నందు సాయంత్రం ఏక వార రుద్రాభిషేకం బిల్వార్చన అష్టోత్తర నామాలను, బిల్వాష్టకం చమకం రుద్రం తో ఆధ్యాత్మికత సంతరించుకుంది. శివ బాలయోగి ఆశ్రమంలో ఉదయం



శివ బాలయోగి ఆశ్రమంలో అభిషేకం చేస్తున్న భక్తులు



కార్తీక దీపోత్సవంలో భాగంగాశ్రీ శృంగేరి శంకరమఠంలో పూజలు చేస్తున్న దృశ్యం. మూడవ రోడ్డులోని బాబా మందిరంలో పూజలు చేస్తున్న దృశ్యం.

స్వామివారికి భక్తుల స్వహస్తాలతో అభిషేకాలను నిర్వహించారు. దీప కాంతులతో స్వామికి నిరాజనం పలికారు. మూడవ రోడ్డు లోని శ్రీ బాబా మందిరంలో కార్తీక దీపాలతో బాబా మందిరం ప్రాంగణంలో రంగవల్లులతో ఏర్పాటుచేసి వాటిలో దీపాలని ఉంచి బిల్వాష్టకం చమకం రుద్రం పఠించారు.



శివ బాలయోగి ఆశ్రమంలో అభిషేకం చేస్తున్న భక్తులు



పూజల్లో పాల్గొన్న భక్తులు

# భక్తి శ్రద్ధలతో సామూహిక రుద్రాభిషేకం

**హిరమండలం , నవంబర్ 17:**

హిరమండలం మండలం కొండరాగోలు గ్రామం లో వంశధార నదీ తీరాన త్రివేణి సంగమ విశేష స్థలంలో అతి ప్రాచీన కాలంలో ప్రతిష్టించబడిన భవాని శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో కార్తీక మాస పర్వదినం సందర్భంగా సోమవారం ఏకాదశవార సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు.గ్రామ పురోహితులు ఆద్వర్యంలో వేదపండితులు చే ఆలయ అర్చకులు , గ్రామ ప్రజలు సహకారం తో నిర్వహించారు.వివిధ గ్రామాలకు చెందిన దంపతులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.అలాగే నీలకంఠేశ్వర స్వామి ఆలయం లో పూజలు చేశారు.ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సైకిల్ యాత్ర చేస్తున్న యువకుడికి అభినందనలు

## శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు.

**పాతపట్నం, నవంబర్ 17,**

'ఆపరేషన్ సింధూర్' అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన తొమ్మిది తీర్మానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు హర్యానాకు చెందిన యువకుడు దీపక్ శర్మ చేపట్టిన సైకిల్ యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోంది. పానీపట్ నుండి ప్రారంభమైన ఈ యాత్రలో భాగంగా, ప్రస్తుతం నాలుగు దివ్యదామాల దర్శనం లక్ష్యంగా, ద్వారక మరియు రామేశ్వరం పూర్తి చేసి పూరీ వైపు ప్రయాణిస్తున్న దీపక్ శర్మ శ్రీకాకుళం జిల్లా మీదుగా వచ్చిన సందర్భంగా జిల్లాబీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. దీపక్ శర్మ చేపట్టిన యాత్ర, తీర్మానాల ప్రాధాన్యం, మొత్తం ప్రయాణ ప్రణాళికపై ఆయన క్లుప్తంగా వివరించగా, జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆయన చేస్తున్న ప్రజా ప్రచార యాత్రను ప్రశంసించి దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తేజేశ్వరరావు "మన జిల్లా మీదుగా ఆయన సాగిస్తున్న ఈ యాత్ర అతి విశిష్టమైనది. పూరి జగన్నాథస్వామిని దర్శించుకుని, అనంతరం బద్రీనాథ్‌లో ఈ యాత్ర ముగుస్తుందన్న విషయం ఆనందదాయకం. దీపక్ శర్మ గారి సంకల్పం విజయవంతం కావాలి. భగవంతుడు ఆయనకు శక్తి, ధైర్యం, ఆశీర్వాదాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. మోడీ ప్రకటించిన తొమ్మిది తీర్మానాలను ప్రజల్లో విస్తృతంగా చేర్చడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని, రాష్ట్రాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులను కలుస్తూ దేశవ్యాప్తంగా ఈ సైకిల్ యాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఈ ప్రయత్నానికి అందరూ తోడ్పాటును అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రెడ్డి నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు, జిల్లా ఐటీ కన్వీనర్ రావాడ పురుషోత్తం, సోషల్ మీడియా కన్వీనర్ బడే తాతారావు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ధన్నానా మదన్, నాయకుడు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



హర్యానాకు చెందిన దీపక్ శర్మను అభినందిస్తున్న శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు.

# నిధుల అవకతవకలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు

## సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దెరాముడు..

**యాడికి, నవంబర్ 17 :**

మండల పరిధిలోని యాడికి గ్రామపంచాయతీకి సంబంధించి నిధులు రూ. 55,41,000 దుర్వినియోగం తదితర సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్య పరిష్కార వేదికలో ఉన్నతాధికారులకు సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దె రాముడు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ యాడికి గ్రామపంచాయతీ నందు దాదాపు రూ. 55,41,000 నిధులు దుర్వినియోగం చేశారని పారిశుద్ధ కార్మికులను వివరాలను అడిగితే తమకు జీతభత్యాలు సక్రమంగా అందించడం లేదని అయితే లక్షలకు లక్షలు పంచాయతీ నిధులు దుర్వినియోగం అవుతున్న ఇలాంటి పారిశుద్ధ కార్మికులకు వేతనాలు మంజూరు చేయకపోవడం బాధాకరమని గ్రామపంచాయతీ నకు సంబంధించి వేలం క్రయవిక్రయాలు వాటిపై పూర్తి అజమాయిషి గ్రామపంచాయతీ అధికారులకు ఉంటుందన్నారు. ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని నిధులు దుర్వినియోగంపై విచారించి , నిధులు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వద్దే రాముడు. శివశంకర్. బండారు రాఘవ పాల్గొన్నారు.




జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్న సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దె రాముడు


మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

## సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**గుత్తి, నవంబర్ 17:**
గుత్తి మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం అందజేశారు. ప్రజా ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ గుత్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ను కలిసి పట్టణంలోని పలు సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు టీ తిమ్మారెడ్డి మహిళా నాయకురాలు హేమలత గారు మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్ నారాయణ అట్లా ఉండదు కార్యదర్శి ఆర్ నారాయణ సీనియర్ నాయకుడు సంజీవ్ పట్టణ ప్రధాన కార్యదర్శులు నూర్ హసన్ మరియు ప్రేమ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్తీక దీపాలతో ధాన్య శివుడు (డ్రోన్ ఫోటో)

## దీపకాంతులతో ధాన్య దేవుడు

**తాడిపత్రి, నవంబర్ 17:**
స్థానిక శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రంలో కార్తీక నాలుగవ సోమవారం పునస్కరించుకొని కార్తీకదీపోత్సవం నడుమ 20 వేల దీప కాంతులతో ధ్యానశివుడు శోభిల్లాడు.


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ అనిల్ కుమార్

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

### తహసిల్దార్ అనిల్ కుమార్..

**బెళుగుప్ప నవంబర్ 17:**
మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజల నుంచి వచ్చే సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తహసిల్దార్ అనిల్ కుమార్ క్రింది స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల సమావేశంలో తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ భూ సమస్యలపై వచ్చే రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా డాట్ ల్యాండ్స్, రీ సర్వే భూములు, ఎక్స్ సర్వీస్ మెన్ అసెస్మెంట్, వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఏ సమస్యల పైన నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ పరబ్రహ్మం, ఆర్ఐ నాగేష్, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

## విరబూసిన బ్రహ్మ కమలాలు

### ప్రత్యేక పూజలు...

**బెళుగుప్ప, నవంబర్ 17:**
బెళుగుప్ప మండలం పరిధిలోని గంగవరం గ్రామంలో శ్రీ వాణి, సత్యనారాయణ చౌదరి దంపతుల ఇంట్లో సోమవారం అరుదైన బ్రహ్మ కమలాలు వికసించాయి. పవిత్రమైన కార్తీక మాసంలో సుమారు 20 బ్రహ్మ కమలాలకు పైగా వికసించడంతో శ్రీవాణి కుటుంబ సభ్యులు బ్రహ్మ కమలం మొక్కకు ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల వారు అరుదుగా కనిపించే బ్రహ్మ కమలాలు వికసించడంతో వాటిని తిలకించారు. ముఖ్యంగా కార్తీక మాసంలో ఈ బ్రహ్మ కమలాలు ఇంట్లో విరబూయడంతో శ్రీవాణి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.


గంగవరం గ్రామంలో శ్రీ వాణి ఇంట్లో విరబూసిన 20కి పైగా బ్రహ్మ కమలాలు


శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు

### యర్రగుడి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో

# ఘనంగా కార్తీక దీపోత్సవం

### స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు.. కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు..



**బెళుగుప్ప, నవంబర్ 17:**
బెళుగుప్ప మండలం పరిధిలోని యర్రగుడి గ్రామంలో కొలువైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయ అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కి పంచామృత రుద్రాభిషేకం, ఆకు పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించి, ఆలయంలో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. వివిధ ఆకృతులలో దీపాలను వెలిగించడంతో ఎంతో చూడముచ్చటగా కనిపించాయి. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


యర్రగుడిలో ఆకు పూజ అలంకరణలో శ్రీ రామలింగేశ్వర స్వామి

# పత్తి క్వింటాలు రూ.12వేలతో కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ ..


**యాడికి. నవంబర్ 17 :**
పత్తి క్వింటాలు రూ.12వేలతో కోనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ డిమాండ్ చేశారు. రైతు సంఘం అధ్వర్యంలో సోమవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ ఉషారాణికి వినతిపత్రం అందించారు. ఈ సంధర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్, సీపీఐ సీనీయర్ నాయకులు వై.సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పెద్దవడుగూరు మండలంతో పాటు తాడిపత్రి నియోజకవర్గం లోని అన్నిమండలాలలో పత్తి, వేరుశనగ, మొక్కజొన్న తదితరపంటలు సాగుచేసి ఖరీఫ్ లో సరైన వర్షాలురాక పెట్టినపెట్టుబడికూడరాక రైతులునష్టపోయి అప్పులఊబిలో కూరుకుపోయారన్నారు. కనీ కరువు మండలాల జాబితాలో మాతాడిపత్రి నియోజకవర్గాన్ని పాలకపక్షాలు విస్మరించాయన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. నియోజకవర్గంలో పత్తి అధికంగా సాగుచేస్తారని, గతరెండు మూడు సంవత్సారాలుగా పత్తి నిల్వలు గిటుబాటులేక పేరుకుపోయాయన్నారు. పత్తిక్వింటా 5 వేలు నుండి 6వేలు ధర అడుగితే ఏవిధంగా రైతుకుగిట్టుబాటు అవుతాదో పాలకులు చెప్పాలన్నారు. క్వింటా పత్తి 12 వేలుతో ప్రభుత్వమే రైతుసేవా కేంద్రాల ద్వారా కోనుగోలు చేయాలన్నారు .
మొక్కజొన్న క్వింటా రూ. 2500తో కోనుగోలుచేయాలని కోరారు. రైతులు ప్రతి సంవత్సరం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతోందని, అరటి ధర 2వేలుకు పడిపోయాయన్నారు. దీంతో రైతులభాధలు అంతా ఇంతా కాదన్నారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి అదుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి పెట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రతి రైతుకు 20 వేల రూపాయలు అన్నదాత "సుఖీభవ వెంటనే అందించాలని, పంటలు నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని ప్రతి చేనేత కార్మీకునికి సంవత్సారానికి రూ.24,000 అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజవర్గం అధ్యక్షకార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ, రంగస్వామి, సీపీఐ సీనియర్ నేత వడుగూరు నారాయణ, నాయకులు, ఉశేన్ పీరా, రంగనాయకులు, అల్లాబకాష్ ,సుధాకర్‌గౌడు, చిన్ననారాయణస్వామి, పప్పునారాయణస్వామి, రఘురామయ్య, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.


. పెద్దవడుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు


. పెద్దవడుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద సమస్యపై తహసిల్దార్‌కి వినతి పత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

# శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

### స్వామివారికి, పంచామృత రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు.. లి దీపాలను వెలిగించిన మహిళలు..



**బెళుగుప్ప, నవంబర్ 17:**
బెళుగుప్పలో వెలసిన శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కార్తీకదీపోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం అర్చకులు చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజించి పూజించారు. భక్తులు మహాశివపురాణం చదివారు. అనంతరం మహిళలు కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కార్తీకదీపాల వెలుగులో స్వామివారితోపాటు, ఆలయం దేదీప్యమానంగా కనిపించింది. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీ మంజునాథ స్వామి


శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు


శాంతినగర్ కాలనీలో జెసిపి సహాయంతో మురికి కాలువ పనులు చేపిస్తున్న ఇంచార్జ్ ఈవో శశికళ

## డ్రైనేజ్ సమస్య పరిష్కారం

### డిప్యూటీ ఎంపీటీవో ఇంచార్జ్ ఈవో శశికళ..

**యాడికి. నవంబర్ 17 :**
యాడికి మండల కేంద్రంలోని శాంతినగర్ ప్యారడైజ్ పాఠశాల సమీపం నందు మురికి నీరు పైకి పోకుండా ఇంటిముందు నిలపడడంతో ఆ కాలనీవాసులు చాలా ఇబ్బంది అనారోగ్యాలకు గురకవ్వడంతో అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందన లేకపోవడంతో వీటిపై పై అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లడంతో రాజరత్నం ఫిర్యాదు మేరకు సోమవారం డిప్యూటీ ఎంపీటీవో ఇన్చార్జివో శశికళ పంచాయతీ సిబ్బంది పరిశీలించి ఈ కాల్వలోని మురికి నీరు పైకి పోవడానికి కాల్వ లేకపోవడంతో ఇక్కడే నిలబడడం గ్రహించిన ఇన్చార్జీవో శశికళ జెసిపి సహాయంతో కాలువ పనులు ప్రారంభం చేశారు ఆ కాలనీలోనే ఓ కుటుంబం పనులు చేయకుండా అడ్డుకోవడం అధికారులు పోలీసులు సహకారంతో మురికి కాలువ పనులను చేశారు ఎన్నో నెల నుండి పెండింగ్ లో ఉన్న కాల్వ సమస్య ఇన్చార్జిఓ శశికళ. పంచాయతీ సిబ్బంది. సచివాలయ సిబ్బంది పోలీస్ సహకారంతో ఈ కాల్వ పనులను చేయించి ఆ నీటిని పెద్ద కాల్వలో కలిపి వేశారు. వీటితో ఎంతో కాలం నుండి ఉన్న మురికి సమస్య పరిష్కారమైంది.


మురికి కాలువ పనులు చేయిస్తున్న ఇంచార్జ్ ఈవో శశికళ


అగాపే ఆశ్రమంలో వృద్ధులకు కంటి వైద్యం చేస్తున్న విశ్రాంత కంటి వైద్య అధికారి మధుసూదన్ రాజు

## అగాపే వృద్ధాశ్రమంలో ఉచిత నేత్ర వైద్య సేవలు


**యాడికి, నవంబర్ 17:**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో ఉన్న అగాపే వృద్ధాశ్రమం లో సోమవారం విశ్రాంత ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి గాదిరాజు మధుసూదన రాజు శ్రీమతి చొక్కరాజు సునీత దంపతులు ఉచిత నేత్ర వైద్యసేవాకార్యక్రమంనిర్వహించారు. వృద్ధులకు అందరికీ ఉచితకంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు అందిస్తామని , ఉచిత కంటి ఆపరేషన్లు కూడా చేయిస్తామని తెలిపారు. శిబిరానికి 138 మంది ప్రజలు హాజరైనట్లు తెలిపారు. అగాపే వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు రెవ.సాలమన్ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు.స్థానిక అమీనా కంటి అద్దాల షాప్ యజమాని సయ్యద్ వలి , జాహిద్ తదితరులు కార్యక్రమం లో సహకరించారు.


అగాపే ఆశ్రమంలో వృద్ధులకు కంటి వైద్యం చేస్తున్న విశ్రాంత కంటి వైద్య అధికారి మధుసూదన్ రాజు

## ఉజ్జయిని మహాకాళేశ్వరుడి అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

### భక్తులతో కిటికిలాడిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రం ..

**తాడిపత్రి, నవంబర్ 17:**
పెన్నానది పరివాహక ప్రాంతంలో వెలిసిన చారిత్రాత్మక దేవాలయంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉజ్జయిని మహా కాళేశ్వరుడి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రం తెల్లవారుఝాము నుంచే మారుమ్రోగింది. దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాలలో భాగంగా 27వ రోజున నాలుగవ సోమవారం పునస్కరించుకొని వేడుకలు శోభాయమయంగా జిల్లాలో ఎక్కడ లేనివిధంగా జరిగాయి. తాడిపత్రిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి పంచామృత అభిషేకాలు, గావించిన అనంతరం గర్భగుడిలో మర్రిచెట్టు ఊడలతో అలంకరణచేసి, శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి శిరస్సుపై మర్రి చెట్టు ఊడలతో తలపాగా కట్టి, వాటిపై కపాలం పెట్టి, మెడలో కపాల మాల, రుద్రాక్షల మాలలు ధరించి ఉజ్జయిని మహా కాళేశ్వరుడి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులు బారులు తీరారు. కార్తీక మాసంలో గత సోమవారాలు, పౌర్ణమి వేళ 365 వత్తుల దీపం వెలిగించని భక్తులు భారీగా తరలివచ్చి కార్తీక నాలుగవ సోమవారం ప్రదోష కాలంలో ఉసిరి కాయలపై ఆవు నెయ్యితో దీపారాధన చేసి కోటి జన్మల పుణ్యఫలం పొందారు.


ఉజ్జయిని మహా కాళేశ్వరుడి అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి .
పుష్పాలతో సుందరంగా అలంకరించిన అంతరాలయం

## మూడు నెలలుగా అందని జీతాలు

### గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల నిరసన..

**రొళ్ల, నవంబర్ 17 :** రొళ్ళ మండలం దొమ్మరొట్టి గ్రామ సమీపంలో ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తాత్కాలిక పద్ధతి లో పని చేస్తున్నా ఉపాధ్యాయులు తమకు మూడు నెలలు నుండి జీతాలు అందక తమ కుటుంబ స్థితిగతులు దారుణంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం పాఠశాల ఆవరణంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దాదాపు 30 మంది పార్ట్ టైం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.అయితే కొన్ని నెలలు నుండి ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించకపోవడంతో విధులు బహిష్కరించారు. రాష్ట్రంలో ఉన్న 193 సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 1900 మంది పార్ట్ టైం ఉపాధ్యాయులు గత 10 నుండి 15 సంవత్సరాలుగా పాఠశాలలో తమ విధులు నిర్వహిస్తున్నామని పేరుకు మాత్రమే పార్ట్ టైం ఉద్యోగస్తులు కానీ డ్యూటీ మాత్రం ఫుల్ టైమ్ తో పాటు ఉదయం,సాయంత్రం స్టడీస్,నైట్ స్టే లు,హాలిడే డ్యూటీ కేర్ టేకర్ ఇలా వివిధ రకాలుగా పనులు చేయించుకుంటున్న అధికారులు మా పార్ట్ టైం ఉపాధ్యాయులు జీతభత్యాల విషయంలో కానీ జాబ్ సెక్యూరిటీ విషయంలో కానీ ఎటువంటి న్యాయం చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ చేసి నిరసనలు తెలియజేశారు.గత 3 నెలల (ఆగస్టు నుండి నవంబర్ వరకు జీతాలు రాక పార్ట్ టైం ఉపాధ్యాయులు కుటుంబాలు కష్టాలతో కొట్టు మిట్టాడుతున్న ప్రభుత్వ ఉన్నతాధికారులు నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రాష్ట్ర యూనియన్ లీడర్ పిలుపు మేరకు విధులు నుండి బహిష్కరించడం జరిగిందని



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు


ప్రిన్సిపాల్ మైలారప్పకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

తెలిపారు.ఉపాధ్యాయులు పలు రకాల డిమాండ్ లను జాబ్ సెక్యూరిటీ,పార్ట్ టైమ్ నుండి కాంటాక్ట్ ఉద్యోగులుగా నియమించడం,అదేవిదంగా ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించడంతొ పాటు వేతనాలు పెంచాలని తదితర డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్పకు అందజేశారు..

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా కార్తీక మాస పూజలు

### కన్నుల పండువగా జోలాతోరణం, కోటి దీపోత్సవం


**ముదిగుబ్బ, నవంబర్ 17:** ముదిగుబ్బలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జ్వాలాతోరణం, కోటి దీపోత్సవం తో వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముదిగుబ్బ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణం సోమవారం భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. కార్తీక మాసం పురస్కరించుకొని ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించినట్లు యువజన సంఘం అధ్యక్షులు కృష్ణ మహేష్ కుమార్ తెలిపారు. మంత్రోచ్చరణలతో ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి సేవలో పాల్గొన్నారు. మండలవ్యాప్తంగా ఆర్యవైశ్య భక్తులు వచ్చి దీపాలు వెలిగిస్తూ కార్తీక మాస పుణ్యస్నానం, దీపారాధన పట్ల తమ భక్తిని వ్యక్తపరిచారు.

**పూలతో శివలింగం – కార్తీక దీపం..**

సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు నిర్వహించిన పూజల్లో పూలతో ప్రత్యేకంగా రూపొందించిన శివలింగం అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. కార్తీక దీపం వెలిగించడం ద్వారా సాన్నిధ్యం, శాంతిని ప్రసాదించేలా కార్యక్రమం సాగింది.

**జ్వాలాతోరణం – కోటి దీపోత్సవం ..**

రాత్రి జ్వాలాతోరణం, రుద్రమహాలక్ష్మి పూజలు, కోటి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జ్వాలాతోరణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఆలయ ప్రాంగణం అద్భుతంగా ప్రకాశించింది. భక్తులు దీపాలు వెలిగిస్తూ కార్తీక మాస మహిమను స్మరించుకున్నారు. ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి శోభాయమానమైన పుష్పాలంకారాలు చేసి, భజనలు, అమ్మవారి కీర్తనలు పాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. కార్యక్రమంలో హరినాథ్, జనార్దన్, గుప్తా, గునుపల్లి నాగరాజు, రత్నం, ఆనంద్ కుమార్, కిషోర్ కుమార్, బాలాజీ, రామయ్య, సత్యం, వాసు, భూపాలం నాగరాజు, శ్రీధర్, సుంకు ప్రసాదు, ప్రభాకర, కిష్ట, పోలేపల్లి ప్రసాదు, కొత్త శ్రీనివాసులు, గోపి, మంజు, సుధాకర, శివ, సురేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మహిళా మండలి సభ్యులు అంబటి జయశ్రీ, భాగ్యమ్మ, సునీత, శ్రీవల్లి, సంగీత, కృష్ణం మాధవి, వంకదార వాసవి, ప్రవల్లిక, సుకన్య, శ్రీలక్ష్మి, భాను, వసుంధర, అఖిల, నిహారిక, సువర్ణ, శశికళ, రాధా తదితరులు పాల్గొన్నారు. దేవాలయ వాతావరణం అంతటా భక్తి శ్రద్ధలతో నిండిపోయింది.


దీపాలను వెలిగిస్తున్న మహిళలు


పూజలందుకున్న కన్యకా పరమేశ్వరి అమ్మవారు


దీపాలను వెలిగిస్తున్న మహిళలు

## రెడ్‌బుక్ పాలకులకు అధికార మదం..

### వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చల్లా మహేష్

**బత్తలపల్లి, నవంబర్ 17:** హిందూపురంలో వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి, అనంతరం ప్రతిపక్ష నేతలను అడ్డుకున్న తీరుపై వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి చల్లా మహేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జిల్లాలో అరాచకం రాజ్యమేలుతోందని టిడిపి గుండాలు పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీ కార్యాలయాలు దేవాలయాలు గా ఉన్న తరుణంలో, ఇటువంటి దుశ్చర్య ద్వారా ప్రజలకు ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారని ఆయన టీడీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.దాడిని ఖండిస్తూ ఘటనా స్థలాన్ని పరిశీలించడానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి బయలుదేరిన పలువురు వైఎస్సార్సీపీ ముఖ్య నేతలను మార్గమధ్యంలోనే పోలీసుల ద్వారా అడ్డుకుని నిర్బంధిస్తూ ప్రతిపక్షం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి పదంపై దృష్టి సారించకుండా మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం కేవలం దుశ్చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ముఖ్యంగా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుపడుతూ ఇది పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రని నాయకుల లాభార్జన కోసమే ఈ పిపిపి విధానం తెచ్చారని ఆరోపించారు. ఈ విధానం ద్వారా పేద విద్యార్థులకు వైద్యవిద్య అందదు అన్న విషయాన్ని ప్రజల్లోకి చురుకుగా తీసుకువెళుతున్నారు అనే నెపంతోనే హిందూపురంలోనే పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని విమర్శించారు. ఈ సంఘటనలో పోలీసుల తీరును తప్పుపడుతూ అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర విభజన విభాగ కార్యదర్శి చల్లా మహేష్ హెచ్చరించారు.




మాట్లాడుతున్న మహా సంస్థాన పీఠాధిపతులు శ్రీ శ్రీ హనుమంత నాథ స్వామీజీ

## శుభకార్యంలో పాల్గొన్న బంధుమిత్రులు

**అమరాపురం, ,నవంబర్ 17:** అమరాపురం సిరా రోడ్డు వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జయమ్మ విశ్వనాథ్ కొడుకు సతీష్ కుమార్ భార్య శ్రీమతి మిత్ర సీమంతం సోమవారం వీరసేవ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి మిత్రకు బంధువులు, స్నేహితులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. విచ్చేసిన బంధుమిత్రులకు విందు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.


మిత్ర సీమంతం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీ మద్దెమ్మ నాగమ్మ దేవాలయం అభివృద్ధికి కృషి

### మహా సంస్థాన పీఠాధిపతులు శ్రీ శ్రీ హనుమంతనాథ స్వామీజీ..

**అమరాపురం, నవంబర్ 17:** మండల పరిధిలో తమ్ముడే పల్లి పంచాయితీ దేవగానపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ మద్దెమ్మ నాగమ్మ దేవతల లక్షద్వీపోత్సవ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం తుంకూరు జిల్లా కొరటగర నియోజకవర్గం ఎలా రాంపురం సంస్థాన పీఠాధిపతి శ్రీ శ్రీ హనుమంతనాథ స్వామీజీ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ యజమానులు మరియు కుంచిటిగా ఒక్కలిగా కుల బంధువులు కలిసి శ్రీ మద్దెమ్మ నాగమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. %వా% ఆలయ కమిటీ వారు యజమానులు కలిసి శ్రీ శ్రీ హనుమంత నాథ స్వామీజీ కి శాలువాలు పూలమాలతో సన్మానం చేశారు. భక్తాదులకు దేవగానపల్లి గ్రామ తోపినవర వంశస్థులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.


పాల్గొన్న భక్తులు

## రైతుల కష్టాలు పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**అనంతపురం, నవంబర్ 17:** అకాలవర్షాలకు పంట నష్టపోయిన న రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్‌లో కోరారు. ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గౌస్ బేగ్. జిల్లా ప్రధనకార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి. యువజ విభాగం రాష్ట్ర అధికారప్రతినిధి గోర్ల మారుతీ నాయుడు.మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బెగ్. యస్.టి. విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ తదితరులు విన్నవించారు . పుట్లూరు,యల్లనూరు, తాడిపత్రి,పెద్దవడుగూరు మండలాల్లో గత మార్చి ఏప్రిల్ నెలలో విపత్తు తుపాన్ వల్ల కురిసిన ఆకాల గాలి వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయన్నారు.

## వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్పకు సన్మానం

### జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బి. డి. నరసింహరాజు ..

**అమరాపురం, నవంబర్ 17.** నియోజకవర్గ పరిధిలోని పలారం గ్రామంలో సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్పను జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు హేమావతి డి. నరసింహరాజు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులుగా తనకు అవకాశం కల్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషశ్రీ చరణ్ , నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నన్ను గుర్తించి ఇటువంటి పదవి అప్పగించడంతో నిరంతర కష్టపడుతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి పార్టీ బలపేతం చేయుటకు తన వంతు బాధ్యతగ కృషి చేస్తానని, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలియజేస్తూ, జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత వర్గాలను ఒక తాటిపై తీసుకొని వస్తానని, అంతేకాకుండా దళితులకు ఏ ఇబ్బందులు రాకుండా కష్టకాలంలో ఉన్న వారిని ఆదుకుంటామని,అధిష్ఠానం ఏ పనులు అప్పజెప్పిన కష్టపడి పనిచేయడానికి కృషి చేస్తూ,రాబోవు ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఈరలక్కప్ప కు ఆయన శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న,ఐటీ వింగ్ చిత్తన్న, మాజీ చైర్మన్ గోవిందరాయప్ప, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, మండల ఇ.సి మెంబెర్ నరసింహారాజు, వెంకటరమణ, మాజీ డీలర్లు హేమావతి రంగనాథ్, గొల్లమారానహళ్లి రంగనాథ్, భైరప్ప, జె మంజునాథ్, పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిదేశ్వర, పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు జి తిప్పేస్వామి, గోంచగర్ మంజునాథ్,వార్డు మెంబెర్ నరసింహామూర్తి, తంబాలహట్టి రంగస్వామి, కేంకేరే మూర్తి పాల్గొన్నారు.


సమన్వయకర్త ఈరలకప్పను సన్మానిస్తున్న వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బి.డి. నరసింహారాజు

## శ్రీ మద్దెమ్మ నాగమ్మ దేవతలకు లక్ష దీపోత్సవం

**అమరాపురం, నవంబర్ 17:** మండల పరిధిలో తమదేపల్లి పంచాయితీ దేవగానపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మద్దెమ్మ దేవి శ్రీ నాగమ్మ దేవి దేవాలయాలలో బసలేనర్ గోత్రానికి చెందిన కుల దేవతలైన శ్రీ మద్దెమ్మ నాగమ్మ దేవతలకు వైభవంగా కార్తీక మాసం చివరి రోజు సోమవారం రాత్రి లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కళాశాలతో పురవీధుల గుండా డప్పు వాయిద్యాలతో శ్రీ మద్దెమ్మ నాగమ్మ దేవాలయం చేరుకొని పూజలు నిర్వహించారు. అర్చకులు దొడ్డయ్య స్వామి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన లలిత సహస్ర పారాయణం, వివిధ రకాల పూజలు నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలతో శ్రీ మద్యెమ్మ నాగమ్మ దేవతలకు పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి మహిళలు అమ్మవారి దేవాలయం చేరుకొని దీపాలు వెలిగించి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.


శ్రీ నాగమ్మ దేవతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం
శ్రీ మద్దెమ్మ దేవతకు పూలతో అలంకరణ


మహిళలు కళశాలతో ఊరేగింపుగా వస్తున్న దృశ్యం. దీపాలను వెలిగిస్తున్న మహిళలు

## ఘనంగా పాతలింగేశ్వర స్వామికి జ్యోతుల ఉత్సవాలు

### పోటెత్తిన భక్తులు ..

**రొళ్ల, నవంబర్ 17 :** మండల పరిధిలోని గొట్టుగురికి గ్రామంలో వెలిసిన శ్రీ పాత లింగేశ్వర స్వామికి కార్తీకమాసం సోమవారం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో జ్యోతుల ఉత్సవాలు నిర్వహించారు. ప్రతి ఏటా కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పాత లింగేశ్వర స్వామికి బోయ కులస్థులు ఆధ్వర్యంలో ఉత్సవాలు జరపడం అనాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా సోమవారం స్వామివారికి వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. హునిసేకుంట, పూజారపల్లి కొడాగార్లగుట్ట,రత్నగిరి, గొట్టుగురికి,తదితర గ్రామాలనుంచి భక్తి శ్రద్ధలతో మహిళలు బియ్యం పిండితో చేసిన చెలిమిడిని జ్యోతులుగా చేసుకొని అక్కడి నుంచి మేళ తాళాలతో వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వచ్చి స్వామికి జ్యోతులను అర్పించారు. ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీ పాతలింగేశ్వర స్వామి



ఉత్సవమూర్తిని ఊరేగిస్తూ జ్యోతులను మోస్తున్న మహిళలు. ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



# హీరోగా ఎంట్రీ ఇస్తున్న రమేష్‌బాబు తనయుడు

ఘట్టమనేని కుటుంబం నుంచి మూడో తరం హీరో ఎంట్రీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు సోదరుడు దివంగత రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన అజయ్ భూపతి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతుండగా, సినిమా నుంచి మరో ఆసక్తికర అప్డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ అధికారికంగా కన్ఫర్మ్ అయ్యింది. ఇది ఆమెకు తొలి తెలుగు చిత్రం. ఈ సందర్భంగా టీం ప్రత్యేక పోస్టర్ విడుదల చేస్తూ రషాకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. కొద్ది రోజులుగా ఆమె నటిస్తుందంటూ ప్రచారం జరుగుతుండగా, సోమవారం విడుదలైన పోస్టర్‌తో దీనికి అధికారిక క్లారిటీ వచ్చింది. 'ఎః4' పేరుతో ప్రచారం జరుగుతున్న ఈ ప్రాజెక్ట్ నవంబర్ నెలలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. బాలీవుడ్‌లో రషా అరంగేట్రం చేసియగా, అప్పుడు 'ఆజాద్' సినిమాలో ఒకే ఒక్క స్పెషల్ సాంగ్‌తోనే ఆమె ఓవర్‌నైట్ స్టార్ అయింది. ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్‌మెంట్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు అదే జోష్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. జయకృష్ణ ఘట్టమనేనిని న్యూ ఏజ్ లవ్ స్టోరీతో ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారు. తిరుపతి ? చిత్తూరు నేపథ్యంతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ కూడా ఈ విషయాన్నే స్పష్టం చేసింది. ఈ చిత్రం తెలుగు సినిమాల్లో కొత్త ట్రెండ్‌ను సెట్ చేసేలా ఉంటుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. 'రాజకుమారుడు'తో మహేష్ బాబును హీరోగా పరిచయం చేసిన అశ్వినీదత్, ఇప్పుడు ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మూడో తరం హీరోను కూడా పరిచయం చేయడం విశేషం. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'శ్రీనివాస మంగాపురం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని మూవీ వర్గాలు చెబుతున్నాయి.

# పుష్పను పోలిన మళయాలీ మూవీ




పుష్పను పోలిన మలయాళీ మూవీ విలాయత్ బుద్ద దీంతో సంబంధం లేదన్న పృథ్వీరాజ్ సుకుమారన్‌పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'విలాయత్ బుద్ధ' మూవీలో పృథ్వీరాజ్ డబుల్ మోహన్ అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులో ఈ హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో కనిపించారు. దీంతో ఈ సినిమా 'పుష్ప'ను ప్రేరణగా తీసుకొని రూపొందించారంటూ వార్తలు మొదల య్యాయి. తాజాగా ఆ వార్తలపై పృథ్వీరాజ్ స్పందించారు. పుష్ప సినిమా రాకముందే 'విలాయత్ బుద్ధ'ను ప్రారంభించాం. కానీ, ఈ చిత్రం రాక ఆలస్యమైంది. మేం దీని ప్రణాళికలు వేసుకున్నప్పటికి ఎర్రచందనం స్మగ్లింప్‌పై ఒక్క సినిమా కూడా రాలేదు. నిర్మాణంలో ఉందని కూడా తెలీదు. దురదృష్టవశాత్తూ 'విలాయత్ బుద్ధ' పూర్తికావడానికి ముందే పుష్ప రెండు భాగాలు వచ్చి సంచలనం సృష్టించాయి. ఈ రెండు చిత్రాలు స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంతో తెరకెక్కడంతో రెండూ ఒకేలా అనిపిస్తున్నాయి. కానీ, డబుల్ మోహన్ పాత్రకు పుష్పకు ఎలాంటి సంబంధం లేదని పృథ్వీరాజ్ తెలిపారు. జయన్ నంబియార్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. అనుమోహన్, ధ్రువన్, వినోద్‌థామస్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఎవరు వచ్చారు? మాస్ ఎంట్రీలో వస్తున్నాడే మన హీరో డబుల్ మోహన్..

# చలన చిత్రోత్సవంలో బాలయ్యకు సన్మానం



గోవాలో 20న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం

ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.



# వచ్చే ఏడాది పెళ్లిపీటలు

మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ బ్రేక్‌లో ఆయన స్వామిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టారు తేజ్.'చక్కని సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. పెళ్లిపై వస్తున్న రూమర్లపై ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది' అని సమాధానమిచ్చారు తేజ్. 'సంబరాల ఏటిగట్టు' చిత్రాన్ని రోహిత్ కె.పి. తెరకెక్కిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. 'తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నానని సాయితేజ్ ఇటీవల ఓ వేదికపై తెలిపారు.

# శివ వైబ్స్ క్రియేట్

శివ వైబ్స్ క్రియేట్ చేస్తున్న నాగ్ అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున. ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.